అ ను బ ం ధ ము

REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA

Founder
K NAGESWARA RAO

Editor
S SAMBHUPRASAD

Vol. 27 } మద్రాసు 9-6-40 ఆదివారము MADRAS, SUNDAY JUNE 9, 1940 { No. 65

314348

స్పెయినులో సర్ సామ్యూలు హోరు

ఫ్రాంసులో జర్మనుల పురోగమన యత్నం

జర్మనులు బ్రహ్మాండమగు మరియొక యుద్ధము ప్రారంభించుట

4000 టాంకులు 5 లక్షల సైన్యము భయంకరంగా పోరాడుచున్నవి

90 మైళ్ల పొడుగున యుద్ధరంగం

పరాసు సేనలు కొన్ని ప్రాంతములలో వెనుకకు మరల్పబడుట

పారిస్, జూన్ 8:—

బ్రెస్లే రంగమున జర్మనులు తమ ఒత్తిడిని కొంతవరకు సడలించి, అమిలే-నయానులమధ్య, అరువదిమైళ్ల వెడల్పు గల రంగమునందు నేడు, క్రొత్తగ, పెద్ద దాడిని ప్రారంభించిరి. ఈ రంగమునందు ఎంత అపారమగు సైనికనష్టము గలుగుచున్నను ఏ మాత్రమును లక్ష్యపెట్టక, 3 లక్షల సైన్యమును యుద్ధరంగమున గుప్పించుచున్నారు. శత్రువు లింత తీవ్రమగుదాడిని సాగించుచుండుటచే, పరాసు సైన్యములు క్రమముగ వెనుకకు తగ్గుటకు ప్రారంభించెను.

ఎయిస్నదీ ప్రాంతమున గూడ జర్మనులు నేడు తీవ్రమగు పెద్దదాడిని ప్రారంభించిరి.

పెమిస్-డిస్-డేస్సునకును, సముద్రతీరమునకును మధ్యనుగల రంగమునందు నేడు బ్రహ్మాండమగు యుద్ధము జరిగె ననియు, ఇట్టి యుద్ధము ఇంతవరకు జరుగ లేదనియు, ఇకమీదగూడ జరుగజాలదనియు దెలుపుచున్నారు.

వేగాండు సేనాని సంతృప్తి

ప్రస్తుతము జరుగుచున్న యుద్ధపరిణామమును గురించి, వేగాండు సేనాని సంతృప్తిని వెల్లడించెనని పరాసు యుద్ధకార్యాలయాధికారి ప్రకటించెను.

పారిస్, జూన్ 8:—

అమిలే-నాయన్‌లమధ్య నేడు ప్రారంభమైన యుద్ధమున జర్మనులు ఏడుసశకవచ శతఘ్నిదళములను, 20 క్రొత్త పదాతిదళములను ఉపయోగించుచున్నారు.

'డీప్'కి 30 మైళ్ల దక్షిణమున పోరాటం

నిన్నటి సాయంత్రము బ్రెస్లేనది పైభాగమున లోయప్రాంతములందు గన్పించిన శత్రుసశకవచ దళములు, వేగముగ ముందునకు సాగిరి. త్వరితముగ ముందునకు చొచ్చుకొనిపోవుచున్న అగ్రగాములను సైన్యములు కొన్ని "ఫోర్జెస్ లా-యూ" ప్రాంతమునకు చేరిరి. అరంగమున మిగిలిన ప్రాంతమున పరిస్థితులం దెక్కువమార్పులు లేవు. అని పరాసు అధికారులు ప్రకటించుచున్నారు.

ఫోర్జెస్-లా-యూ అను ప్రదేశము.

వాల్-డీప్‌కోడ్డుమీద, డీప్‌కి ఆగ్నేయముగ 30 మైళ్లమాత్రమున నున్నది.

క్రొత్తశత్రుసైన్యములు రంగమును ప్రవేశించుట

పరాసు అధికారులు గావించిన మరియొక ప్రకటనయం దిటుల దెలుపబడెను. సముద్రతీరమునకును, పేమిస్‌డె, డేస్సునకును మధ్యనున్న రంగమునందంతను నిన్నటి సాయంత్రమునకును గూడ యుద్ధము సాగుచునే యుండెను. ఓయిస్ నదికి పడమటిరంగమున శత్రులు, బ్రెస్లేనది దిగువ ప్రాంతమున వత్తిడిని తగ్గించి ఆమిలే-నాయన్‌ల మధ్య విశాలమగు రంగమున అధికముగ వత్తిడి కలుగజేయుచున్నారు. ఇంతవరకును వెనుకకెక్కడనో యుంచబడుచున్న శత్రుపదాతిదళములను ముందునకుదెచ్చి ఉపయోగించుచున్నారు. ఈ పదాతిసైన్యములు, ఇంతవరకును ముందున్న సశకవచ శతఘ్నిదళములతోడను, బలమగు సాధారణ శతఘ్నిదళములతోడను కలసి తీవ్రముగ నెదుర్చుచున్నారు. నిన్నటిదినమున నీ రంగమున ఏడు శత్రుసశకవచదళములమాత్రమే రంగమున నిలచిపోరాడుచుండెను. వీనికితోడు నేడు మరి 20 కి పైగా క్రొత్తదళములు రంగమున దింపబడెను. మన సైన్యములు, అధిక సంఖ్యాకములగు నీ సైన్యముల ప్రతిఘటించి వాని గమనమును చాలవరకు నిరోధించుచున్నవి. ముందున కొన్నిసైన్యములు అటుల నిరోధించుచుండ, మిగతా సైన్యములు ముందుగ నేర్పరుచుకొనిన ప్రకారము వేర్వేరుప్రాంతములకు వెనుకకు తగ్గుచుండెను. మన సైన్యములు శత్రువులకు అపారమగు నష్టమును కలుగజేసెనని అందరును దెలుపుచున్నారు.

ఓయిస్‌నదికి తూర్పువైపురంగమున గూడ శత్రువులవత్తిడి అధికమయ్యెను. అక్కడగూడ శత్రువులు క్రొత్తసైన్యములనుదెచ్చి రంగమున నిలిపిరి ఇని సశకవచదళములకు బాసటయై నిలచి పరాసుసైన్యముల నెదుర్చుచున్నవి. శత్రువులకు వచ్చిచేరిన క్రొత్తబలమువలన ఎయిస్‌నది పశ్చిమపర్వతప్రాంతములలో కొంతభాగము మన స్వాధీనము లాక్రమింపగలిగెను.

నిన్నటిపోరాటములో మేజరు పూయలుగారి నాయకత్వమున పోరాడుచున్న శతఘ్నులదళము 38 జర్మనుటాంకుల నిర్మూలించెను. కెప్టెన్ వండెల్లీగారి శతఘ్నిదళము 19 శత్రుటాంకుల నిర్మూలించెను. మేజరు జానిన్‌గారి శతఘ్నిదళము, 100 మీటరులదూరమునుండి పోరాడుచు 77 శత్రుఫిరంగుల ధ్వంసమొనర్చెను.

శత్రుసైనిక కేంద్రీకరణములపై బాంబులు

మన విమానదళముగూడ నిరంతరము శత్రువుల నెదిర్చి బాంబులువేయుచు మన సైన్యములకు చాల సహాయమొనర్చుచుండెను. శత్రుసైన్యకేంద్రములపైనను, సస్లయిబండ్లపైనను, టాంకులపైనను మనవిమానములు బాంబులువేసి, చెదరగొట్టుచుండెను. నేటిమధ్యాహ్నం 150 మిత్రమండలిబాంబరు విమానములు, మిత్రమండలి ఫైటరువిమానముల సహాయముతో శత్రువుల నెదిర్చి వేలకొలదిబాంబులను శత్రుసైనిక కేంద్రముల పై గురిపించెను. నాకావిమానములు నిన్నరాత్రి బర్లిను పరిసరములయందుగల కొన్ని ఫాక్టరీలపైన బాంబువేసి ధ్వంసమొనర్చెను. పిమ్మట మనవిమానములన్నియు సురక్షితముగ వచ్చిచేరెను. (రూటరు)

యుద్ధస్థితి సంతృప్తికరముగనే యున్నది

పారిస్, జూన్ 8:—

నిన్న మొన్నటి యుద్ధమునుగురించి, పరాసు సైనికాధికారి యొకరు ప్రసంగించుచు పరిస్థితులు సంతృప్తికరముగనే యున్నవని. "ఇపుడుజరుగుచున్నది పరాసు సైన్యముల తిరోగమనముగాదు. వ్యూహాలోచితమగు సైనిక ఉపసంహరణము" అని అతడు నుడివెను. (రూటరు)

జర్మను ప్రకటన

బర్లిన్, జూను 8:—

జర్మను సైనికాధికారు లీక్రింది ప్రకటనమ గావించిరి. సోమునదికిని, ఎయిస్-ఓయిస్‌కాలువకును దక్షిణప్రాంతములలో యుద్ధకార్యక్రమము పవ్యముగనే సాగుచున్నది. జర్మనువిమానములు, సోమునదిప్రాంతమున ఆకసమున నెగురుచు శత్రుసైనిక కేంద్రీకరణలపై బాంబులు వర్షించి చెల్లాచెదరుచేసి సహాయమొనగ్చుచుండెను.

పరిశోధన విమానములు బ్రిటిషుదేశముపైకి అశ్వేషణార్థమరిగి, ఆంగ్లదేశమున దక్షిణప్రాంతమునను, తూర్పుప్రాంతమునను గల విమానాశ్రయములపై బాంబులు వేసెను. (రూటరు)

పారిస్, జూన్ 8:—

పరాసు సైన్యముల స్థానముల మధ్య నక్కడక్కడ గల ప్రక్కసందులనుండ, జర్మను టాంకుల దళ మొకటి నిన్నటిదినమున చొచ్చుకొని రాగలిగెను అని నేడుదయ మొక పరాసు సైనికాధికారి దెలిపెను. కాని ఆ టాంకు దళమునకు సమవెంట పదాతి బలం సహాయముగా రాలేకపోయినది. పరాసు సైన్యాలు, సదరు టాంకు దళాన్ని చుట్టుముట్టి సహాయముందకుండా జేయడానికి ప్రయత్నిస్తున్నారు. సోమునదికి పడమటి ప్రాంతంలోను, బ్రెస్లే నదివద్దను, ఎయిస్ నదిమీదగల ఎయిలెట్టే వద్దను, జర్మను సైన్యాలు ముందునకు త్రోసుకొని వచ్చుటచే, వానికి మధ్య ప్రాంతంలో గల పరాసు సైన్యాలకు మొప్పం గలుగకుండ చేయుటకు వానిని కొంతమేరకు వెనుకకు తెచ్చి నిలపుచున్నారు. సోయిసన్సనకు ఉత్తరమున పరాసు సైన్యాలు నేడుదయం వరకును కూడా ఎయిస్ నదికి ఉత్తరపు తీరానసే వున్నవి! ఏయిస్—ఓయిస్ వదులకు మధ్య నేటి దినం, యుద్ధం అతి దారుణంగా సాగినది. ఈ యుద్ధం, ఓయిస్ నదికి ఉభయతీరములకు గూడ వ్యాపించింది. ఇపుడు జరుగుచున్న యుద్ధంలో ఘలానిది యుద్ధరంగమని, ఘలానివరుసలో శత్రువులున్నారని చెప్పుటకు వీలు లేదు. ఒక్కొక్కచోట శత్రువులు పన్నని పందుచేసికొని సైన్యాలనుండి చాలా వెనుక భాగాలకు గూడా చొచ్చుకొని పోతుంటారు. ఉదాహరణకు బ్రెస్లే నదీప్రాంతంలో జరిగిన ఒక సంఘటనాన్ని తీసుకోండి. ఇచట ఒక జర్మను సశకవచ శతఘ్నిదళం, పరిసు సైనిక శ్రేణులకు వెనుక భాగానికి చొచ్చుకొని వచ్చి 12, 14 మైళ్ల దూరం వరకూ గూడ సాగిపోయింది. ఈ శతఘ్ని దళపు బలమెంతో ఇంకా సరిగా తెలియలేదు. ఈ శత్రుదళం ఆగ్నేయంగా నడచిపోతున్నది. (రూటరు)

ఆమియన్సు-సోమురంగము

పారిస్, జూన్ 8:—

ఇపుడు ప్రాన్సులో జరుగుచున్న యుద్ధంలో జర్మనులు తమకున్న సశకవచ శతఘ్నిదళమంతటిలోను రెండుభాగముల నుపయోగించుచున్నారని పరాసు సైనికాధికారి నుడివెను. జర్మను లింత దురుద్దేశ్యముగ సశకవచదళముల నుపయోగిస్తున్న గూడ పరాసుపదాతిదళాలు ఏ మాత్రం చెక్కుచెదరకుండా వానిని ప్రతిఘటిస్తున్నాయి. శత్రువులు యుద్ధరంగంలోకి, టాంకులను, సశకవచ శతఘ్నులను, పదాతులను నుప్పించి నాల్గురోజులుగా అగ్నివర్షంకురిపిస్తున్నా పరాసుసైన్యాలు తమ స్థానాలను ఏమాత్రం వదలలేదు. ఆ ప్రదేశాలను వదలి వెనుక సిద్ధపరుపబడిన ప్రదేశాలకు రావలసినదని సైనికాధికారులు ఉత్తరు విచ్చినప్పుడు, అతి చాకచక్యంతో, శత్రులను గురిని తప్పించుకొని పరాసుసైన్యాలు సంపూర్ణమగు క్రమశిక్షణతో వెనుకకువచ్చి క్రొత్తప్రదేశాలలో సిద్ధముగ నిలచుచున్నవి. ఈ విధముగా సైన్యములను వెనుకకు తెచ్చుట-అమియన్సు నుండి సోమునదివరకు గల మధ్యరంగంలో మాత్రమే అవసరమైనది

అయిదవరోజు యుద్ధం

అయిదవరోజు ఉదయం తిరిగి ప్రారంభమగు పరికి, ఇంకా ఉభయసైన్యాలు, సముద్రతీరమున లిత్రిపోర్టు నుండి, సోయిస్ ఎయిస్ కాలువ, ఎయిస్ నదిని కలియు ప్రదేశమున గల బ్యూగాండుకో మిస్ అను గ్రామము వరకును గూడ యుద్ధం భయంకరంగానే సాగుచున్నది. రెథెల్-అట్టిగ్నీల మధ్యప్రాంతంలో ఎయిస్ నదిని దాటుటకు జర్మనులు ఇంకా ప్రయత్నించలేదు. నిరంతరం శతఘ్నుల నుపయోగించి, ఈ ప్రాంతమును చిత్తుకొట్టుటకు మాత్రమే ప్రయత్నించుచున్నారు. నిన్నటిదినం, జర్మనులు సోయిసన్సకు తూర్పుగా ఎయిస్ నదిని దాటుటకు ప్రయత్నించారు. తీవ్రమగు పోరాటం జరిగిన జర్మనులు తిమ్మప్రయత్నం వదలుకోవలసివచ్చినది.

అపుడే సంతసింపరాదు

లండను, జూను 8:—

పారిసువైపున జరుగుచున్న యుద్ధఫలితముల గురించి, అపుడే ఇదమిత్థమని చెప్పుటకు వీలు లేదని, లండనులో అధికారులు అనుకుంటున్నారు. అందుచే అపుడే సంతోషింపరా దని హెచ్చరిస్తున్నారు.

జర్మనటాంకుదళాలు కొన్ని పరాసు సైనికశ్రేణుల భేదించుకొని ఫోర్జెస్-లె-యూ వరకు చొచ్చుకొనిపోయినవిషయము నిజమేనని అధికారులు దెలుపుచున్నారు. కాని అవళాలకు వెంట శత్రుపదాతిదళాలు ప్రవేశింపక పోవుటచే, ఇది అంత ప్రమాదకరమైనదిగాదనీ, ఆ టాంకులు అచట మందుసందు, పెట్రోలులేక నిలచిపోవలసి వచ్చునని అనుకుంటున్నారు. మిత్రమండలివారపుడే అంత సంతోషించడానికి వీలులేకపోయినా, పరాసుసైన్యాలు ఇన్నిరోజులభయంకరమగు పోరాటములలో శత్రులకు ముందుసుగ సాగకుండ నిరోధించుట చాల సంతసింపదగిన విషయమని దెలుపుచున్నారు.

ప్రస్తుతం జర్మనులు సాగించుచున్నదాడియే, అసలు ప్రధానమగు దాడియగునో కాదో, లేక శత్రులు ఇంకొకచోట పెద్దదాడిని ప్రారంభింపపోతున్నారో ఇంకా చెప్పుట కష్టం. జర్మనులకు ఇంకా చాల మూలబలం వుండవచ్చు. ప్రస్తుత మీదాడి సఫలంగాకపోతే ఆమూలబలాలను గూడ ఏ క్షణములోనైనా తెచ్చి ఉపయోగింపవచ్చును.

4000 టాంకులు 5 లక్షల సైన్యం రంగంలో దిగి పోరాడుతున్నవి

పారిస్, జూన్ 8:—

ప్రస్తుత యుద్ధపు భయంకరస్వభావాన్ని బట్టి చూచినా దారుణపద్ధతులబట్టిజూచినా, నేడు ప్రాంసులో జరుగుచున్న యుద్ధానికి, వెనుకటి మహాసంగ్రామంలో జరిగిన ఏ యుద్ధమును ఏ మాత్రము గూడ సాటిరాలేదు ఇపుడు జరుగుచున్న యుద్ధరంగం 94 మైళ్లు, సుమారు 4000 టాంకులు 5 లక్షల సైన్యం నేడుదయం యుద్ధరంగంలోనికి దిగారు. ప్రాచీన కాలంలో ఆమట్యూటను పూర్వీకులువలె నేడు గూడ జర్మనుపదాతి సైనికులు ఒక్కరొక్కరు బాపటయై పొదివినడుచును, మిత్రమండలి శతఘ్నుల మృత్యుగహ్వరమునకు అత్యుత్సాహంతో ప్రవేశిస్తున్నారు. జర్మను పదాతి సైన్యాలీవిధంగా నేడు నేరువనే లేచి ఆమియాస్సకు దక్షిణ ప్రాంతములో సువయాస్‌కు వాయవ్యంగా 15 మైళ్లమారంలోవున్న రాయి ప్రాంతమునుండియు ముందునకు జని అంతకు పూర్వమే పరాసుసైనికులచే వదలివేయబడిన స్థానాలను ఆక్రమించారు. ఆస్థానాలను అతిక్రమించి ముందుకు పోరడానికి ప్రయత్నింపగా ఎడమ వైపున బ్రెస్లీనదీ తీరమునుండి, పడమటి వైపున ఓయిస్ నదీతీరమువైపునుండి పరాసు సైనికుల అగ్నివర్షానికి గురియైనారు. వీనికి పైగా అందు పరాసు విమానాలు గూడ వచ్చి శత్రుసైన్యాలను సీల్చివేసినవి. మధ్యాహ్నం సరికి జర్మను సేనలు ఇసుక పాతరలవలె ఇంకను వచ్చి పడుచుండుటచే పరాసు సేనలు వెనుకకు తగ్గవలసి వచ్చినది జర్మను లీరంగం కొంత ముందుకు వచ్చిరేగాని, పరాసు సైన్యాలను ఎక్కడు భేదించుకొని పోలేదు. నిన్న కయూ వరకు చొచ్చుకొని వచ్చిన జర్మను టాంకుల దళాలపైన మిత్రమండలి విమానాలు బాంబులు వర్షించి తీవ్రముగ ఎదిర్చెను. ఈ ప్రాంతాలు, నదులమయమైన పచటచే జర్మను టాంకులు అంత చురుకుగా ముందుకు పోవడానికి అవకాశంలేదు. (రూటరు)

సిమ్లా ప్రభుత్వ మేమి చేయును

మాంచెస్టరు గార్డియను ప్రశ్న

ఎమెరీ ఇండియా రావలె ననుట

లండన్, జూన్ 8:—

మిత్రమండలివారికి తోడ్పడవలెనని భారత దేశములో నసంఖ్యాకులు వాంఛించుచున్న వాంఛను పురస్కరించుకొని 'మనకును భారత దేశములో నత్యధిక భాగమునకును కలిగిన వైమనస్యమును తొలగించి, యుద్ధములో మనకు జయము కలుగుటకై భారతీయులందరితోడ్పాటు గైకొనుటకు సిమ్లా ప్రభుత్వ మేమిచేయ బోవుచున్నది?' అని మాంచెస్టరు గార్డియను పత్రిక ప్రశ్నించుచున్నది.

దూరదృష్టి, సరుసద్దేశ్యములు, శక్తి సామర్థ్యములు కల ఎమెరీగారు, ధైర్యము, భారతదేశమునందు విశ్వాసము కల ఎమెరీగారు భారతదేశము వెళ్లి భారతదేశ నాయకులతో సంభాషణలు జరుపవలెనని పత్రిక కోరుచున్నది.

న్యూస్ క్రానికల్ పత్రిక

ఇరుపక్షములవారిలోను పద్భావనము, వివేకమున్నచో భారత సమస్యా పరిష్కారము చూపుమేరలో నున్నదని న్యూస్ క్రానికల్ పత్రిక వ్రాయుచున్నది. ప్రజాప్రతినిధి ప్రభుత్వ మేర్పరుచు ఉద్యమమునందు భారత దేశము 'ఎకిల్లీసు హీలు'గా అనగా బలహీన స్థానముగా నున్నదనియు, ఒడంబడిక కుదురుచో ఇంగ్లండుకు సైతికసహాయము మాత్రమే గాక వస్తుసామగ్రి గూడ విశేషముగా లభింపగలదనియు పత్రిక వ్రాయుచున్నది. (రూటర్)

బెర్లిను పరిసరములపై బాంబులు

ఫ్రెంచి విమానములు భద్రముగా తిరిగి వచ్చుట

(రూటరు)

లండను, జూను 8:—

ఫ్రెంచి నౌకాదళమునకు చెందిన యుద్ధవిమానములు నిన్న రాత్రి బెర్లిను పరిసరములందు గల ఫాక్టరీలపైన బాంబులు వేసినవి. అన్ని విమానములు భద్రముగా తిరిగి వచ్చినవని ఫ్రెంచి అడ్మిరాల్టీ ప్రకటన తెలుపుచున్నది.

ఫ్లాండర్సునుండి తిరిగి వచ్చిన భారతసైనికులు

అమెరీగారు యోగక్షేమము లరయుట

ధైర్యసాహసముల ప్రశంస

లండను, జూన్ 8:—

ఫ్లాండర్సునుండి తిరిగివచ్చిన భారతీయ పదయానసైనికుల జట్లను ఇంగ్లాండులో ఒకచోట వారున్న మకాముందు భారతమంత్రి అమెరీగారు డెవన్‌షైరుప్రభువు, సర్ సిడ్నీ మస్సర్టిలు సేనానిగార్లతో కలసి పరామర్శించిరి. అమెరీగారు ఆసైనికవంక్తులమధ్య నెమ్మదిగా నడుస్తూ అస్వస్థులు నిలచి ప్రత్యేక సైనికునితో మాట్లాడుచూ వెళ్లిరి. ఆఖరున అమెరీగారు సద్యోజాతముగ ఇట్లు ఉపన్యసించిరి:—

"మిమ్ము ఇవాళ ఇక్కడ చూడడం నాకు సంతోషముగా నున్నది. మీరు క్షేమంగా తిరిగి వచ్చినదానికి శతకోటులును, గడచిన కొన్ని కష్టవారములలోను చేసిన అద్భుతమైన పనికి అభినందించగల భాగ్యము నాకు అబ్బినది. ఫిరంగి సుండ్లమధ్య మీ కంటె ఎక్కువ స్థయిర్యముగా నిలబడి, మీ కంటె ఎక్కువ బాగా పనిచేసినవారు లేరని నాకు తెలుస్తున్నది వెనకకు మరలరలసివచ్చినా, మీరు ధైర్యముతో నున్నారు. మీరు ఇకమీద ఏమి చేయాలనో, యెక్కడికి వెళ్లాలో నేను ఇప్పుడు చెప్పలేను.

అమెరీగారి తనిఖీ అయినతర్వాత, బ్రిటిషు దండయాత్రా సైన్యముతో నుండిన రూటరు విలేఖరి అనేకమంది బ్రిటిషు, భారతీయ ఉద్యోగులతోను, సైనికులతోను తిరిగి పరిచయము చేసుకొని, వారు డనుకర్కుద్వారా ఇంగ్లాండుకు వచ్చినప్పుడు వారి అనుభవముల గురించిన కథలు విన్నాడు. భారతీయులందరి లెక్కయిప్పుడు తేలినది. ఇవాళ ఉదయం 2 ఘంటలకు మకౌనుకు చేరిన మాలీసువాడు ఆఖరువాడు. అతడు తనతోడివారినుండి తప్పిపోయిందున ఒక బ్రిటిషు మేజరుతో చేరుకొనివచ్చెను. ఆ మేజరు అతని దయచూచెనని చెప్పెను. సముద్రము వైపుకు నడవవలసినదని భారతీయ సైనికులకు రెండు ఘంటల నోటీసు ఇచ్చారు. "అందమైన మూకంచరగాడిదలను వదలిపెట్టవలసివచ్చినది. అక్కడ మంచి మేతఉన్నదిగాని, వాటిని విడవడం విచారకరమైనపని అని ఒక భారతీయ సైనికోద్యోగి చెప్పెను. అతర్వాత రాత్రినడక, శత్రువులతో దాగుడుమూతలాడుట జరిగినది. కొన్నిసమయములలో జర్మనుసైన్యములు పొలాలలో చెట్టు, కంచెలవెనక దాగుకొన్న భారతీయ సైనికులకు అతిసమీపంగా వెళ్లుచుండెడివి భారతీయ సైనికులు "అమితఅద్భుతమైన" వారని ఒక బ్రిటిషు ఉద్యోగి చెప్పెను.

ఇంగ్లాండులో భారతీయ మకాము ఇవాళటి ఎండలో భారతదేశపు కొండప్రదేశాన్ని జ్ఞాపికి తెచ్చుచున్నది. పైన చెట్లమధ్య సైనికులు తమ గుడారములు వేసుకొన్నారు. వారు అక్కడచేరి వారము మాత్రమే అయినదిగాని ఈలోగానే ప్రార్థనలకు మసీదును తయారుచేసారు. అది చెట్లక్రింద పరిశుభ్రమైన స్థలము దానిచుట్టూ కర్ర మొద్దులు పెట్టారు. నేలమీద ఎండుగడ్డి పరచబడినది. లిల్లీకర్గర వారు కట్టిన మసీదులో సుందరమైన తివాసీ ఉండినది. రూటరు భారత సైనికులను ఆఖరున చూచినది. అక్కడనే అతివాసీని వదలిపెట్టి రావలసివచ్చినది.

ఇవాళ పెరేడులో కొంతమంది భారతీయులు ఖాకీటోపీ పెట్టుకొని యుండినారు. కొందరు ఉక్కుహెల్మెటులను ధరించియుండినారు. అమెరీగారి తనిఖీ యైనతర్వాత అందరును చెట్లమీద నున్న టోపీలతో సిగరెట్లుపీలుస్తూ వుండినారు.

కొంతమంది క్రొత్తగా యియ్యబడిన దుస్తులతో పెరేడులో నిలుచున్నారు. తక్కినవారు ఫ్రాన్సునుండి ఏ దుస్తులతో వచ్చారో వాటినే వేసుకొన్నారు. కాని, క్రొత్తనేదో, పాతనేదో తెలుసుకొనవీలులేనంత శుభ్రముగా వుంచుకొన్నారు.

కంచరగాడిదలు లేకపోతే వారిజీవితములో లోటు వుంటుంది కాని, వారు కవాతుచేస్తూ పనిజట్లుగా వ్యవహరిస్తూ వున్నారు. డిసెంబరులో ఇండియానుండి ఫ్రాన్సుకు తెచ్చిన ఒకకుక్కపిల్ల "సుక్కి" భద్రంగా వచ్చినది. దాని నిస్వాము రూల్సు ప్రకారము క్వారంటైనులో వుంచియున్నారు.

ఫ్రాన్సులో భారతీయ సైనికులతోనుండిన ఒక సై. యం. సి. ఏ. యువక భారతీయుడు నేపాళుడు ఒకకొండకొనలవంటి దానిని ఏర్పరిచాడు. అక్కడ భారతీయ సైనికులు సిగరెట్లు కొనవచ్చును. అతడు డన్‌కర్కుకు వచ్చే మార్గంలో చాలా కొద్దిలో తప్పించుకొనెనని రూటరు విలేఖరితో చెప్పెను. ఒకనాడు జర్మను విమానము అతనిపై తీవ్రముగా బాంబులు వేసినది అతని మోటారుకారుకు తగిలి, అది 8 మారులు రెపరెపలాడెనే లేచినది. "కొంతమంది స్కాట్లండువాడు నన్ను బయటికి లాగాడు. నాకేమీ దెబ్బతగలలేదు. నాకు 9 ప్రాణాలుండవలెనని వారు నాతో అన్నారు" అని నవ్వుతూ రూటరుతో చెప్పెను.

నౌకాదళ బలం

మిత్రమండలివారికి ఎక్కువ

యుద్ధప్రారంభమునుండి కలిగిన నష్టములు

(రూటరు)

లండను, జూన్ 8 —

యుద్ధప్రారంభమునకంటె ఇప్పుడు నౌకాదళ బలము మిత్రమండలివారికి శత్రుబలముకన్న ఎక్కువగా నున్నదని అడ్మిరాల్టీవారు తెలుపుచున్నారు.

యుద్ధప్రారంభమున బ్రిటిషుసామ్రాజ్యనౌకాదళములబలము, కలిగిన నష్టములు ఇట్లున్నవి —

	ఉండినవి.	నష్టమైనవి.
పెద్దనావలు	15	1
విమానవాహకనావలు	7	1
క్రూయిజర్లు	62	2
డిస్ట్రాయర్లు	185	20
జలాంతర్గాములు	58	8
గనులుతుడిచే నావలు	-	
తగైరాలు	108	6

యుద్ధము ప్రారంభమైనదిమొదలు సమరనావలు తప్ప తక్కిన అన్నిరకాల యుద్ధనావలు ఎక్కువసంఖ్యగాక, సాయుధ వర్తకక్రూయిజర్లు 53 చేరి బ్రిటిషు నౌకాదళము బల మిచ్చినవి. వీటిలో ఒక టేనష్టమైనది. 1500 పైగా చిన్నయుద్ధనావలు సహాయ నావలు ఉండినవి. వీటిలో 58 మాత్రము నష్టమైనవి బ్రిటిషు నౌకా నిర్మాణస్థానములలో పది లక్షల టన్నులకు పైగా యుద్ధనావలు నిర్మింపబడుచున్నవి.

జర్మను నౌకాదళములో పనికివచ్చే వాటిలో ఎక్కువ భాగము నాశనమై పోయినవి.

బ్రిటిషు సాయుధవర్తక నావ మునుగుట

నలుగురు హతులగుట

లండను, జూను 8 —

సాయుధవర్తకనావ "కారింథియా" (20,277 టన్నులు) నష్టమైనది. దానిని యాబోటు ఒకటి టార్పెడోతో చేసినది. ఇద్దరు ఉద్యోగులు, ఇద్దరు నావికులు హతులైరి తక్కినవారందరు రక్షింపబడిరి. యుద్ధమునకు ముందు "కారింథియా" మూనవార్డులైటుస్టారు ప్రయాణిక నావగా నుండినది. (రూటరు)

ఇంగ్లాండు దేశరక్షణ ప్రాముఖ్యము

క్రొత్త సైనికాధికారుల నియమనము

లండను, జూన్ 8.—

యుద్ధకార్యాలయమువారు ఇట్లు ప్రకటించుచున్నారు:—

"దేశరక్షణ ఎక్కువ ప్రాముఖ్యము దాల్చుటవలన, జెనరల్ సర్ రాబర్టుగార్డను ఫీల్డ్‌సమగారు పశ్చిమనాయకత్వమున ప్రధాన సేనానిగాను, లెఫ్టెనెంటు జనరలు సర్ రోలాండు ఆడంగారు ఉత్తర నాయకత్వమున ప్రధానసేనానిగాను ఉందురు. ఫీల్డ్‌సమగారి ఖాళీగా మేజరు జెనరల్ జేమస్‌గారు లెఫ్టెనెంటు జెనరలు తాత్కాలికహోదాతో అడ్జుటెంటు జెనరలుగా నుందురు" (రూటరు)

బ్రిటిషుసేనాని ఫ్రెంచిప్రధానసేనానితో సంప్రదించుట

పారిసు, జూన్ 8 —

గోర్టుప్రభువుకు ఫ్రెంచిప్రధానియైన లెఫ్టెనెంటు జెనరలు వేవాలుగారు ఫ్రాన్సుకు వచ్చారు. వేగాండు, జార్జెస్ సేనానిగార్లతో సంప్రదింపులు చేస్తున్నారు.

తాత్కాలిక జాతీయ ప్రభుత్వము

ప్రజాప్రతినిధి పరిషన్నిర్మాణము

బ్రిటిషుప్రభుత్వ కర్తవ్యము

శ్రీ సుభాష్‌బోసు ప్రకటన

కర్సాంగ్, జూన్ 8:—

వెంటనే కేంద్రమున తాత్కాలిక జాతీయ ప్రభుత్వము నేర్పరుపవలెనని హిందువులును, మహమ్మదీయులును కలసి కోరవలెననియు, ఈ జాతీయప్రభుత్వమునకు అన్నిఅధికారము లొసంగవలెననియు తెలుపుచు శ్రీ బాబు సుభాష్ చంద్రబోసుగారొక ప్రకటన గావించుచున్నారు. ఆయనప్రకటన యిట్లున్నది:—

యుద్ధములో భారతదేశసహాయమును పొందుటకు బ్రిటిషుప్రభుత్వమువారు అన్నివిధముల ప్రయత్నింపగలరని రాజప్రతినిధి, భారతకార్యదర్శిగారలు చెప్పినమాటలవలన తెలియుచున్నది. స్వాతంత్ర్యముకావలెనని భారతీయులు కోరుకోర్కెను సంతృప్తిపరుపకుండ భారతీయుల ద్రవ్యము, మనుష్యులు పుచ్చుకొనబడుదురనుట స్పష్టము. యింగ్లాండు యిబ్బందిలోనుండగా మనము ఇంగ్లీషువారికి కష్టపెట్టరాదనిగాంధి మహాత్ముడు చెప్పుటచేత బ్రిటిషుప్రభుత్వమువారు ఈపాలిసీ నవలంబింప సాహసించిరని నా స్వకీయాభిప్రాయము. మహాత్ముని అభిప్రాయము గాంధిగారి అనుచరులచేమాత్రమే గాక పండిత జవహర్లాల్ నెహ్రూగారిచేగూడ ఆమోదింపబడియున్నది. కావున భారతదేశములో బ్రిటిషు సామ్రాజ్యప్రభుత్వమువారు అవలంబించుచున్న కొత్తపద్ధతికి కాంగ్రెసుకమిటీలే పరోక్షముగా బాధ్యులని తలచిన తప్పుకాదు.

మనకు వెంటనే స్వాతంత్ర్యము కావలెను

యుద్ధములో మనసహాయము పొందుప్రయత్నమును బ్రిటిషు ప్రభుత్వమువారు తిగ్గింపరని నాకు తోచుచున్నది. ఈ కారణముచేత హరిపురాకాంగ్రెస్ యుద్ధతీర్మానమునే వేదముగా భావించు నావంటివారికి క్లిష్టస్థితి యేర్పడినది. ఇకముందు బ్రిటిష్‌వారిసేనలు అపజయములు పొందినకొలది బ్రిటిష్‌ప్రభుత్వమువారు ధైర్యముగా భారతదేశముయొక్క సహాయమును పొందజూచుచుందురు. కాని మనము అస్వతంత్రులముగా నున్నంతకాలము, ఐరోపాఖండ వ్యవహారములలో మనకెట్టిశ్రద్ధ యుండగలదు? మనకు వెంటనే స్వతంత్రము కావలెను. ఎప్పుడో యెదోయిత్తుమని వాగ్దానము చేసినచో మన ప్రజల నమ్మి వెంటనే బ్రిటిష్‌వారు మనకు యిచ్చుదానినిబట్టి మనము బ్రిటిష్‌వారి ఉద్దేశ్యము తెల్సికొనగలము. ఇదివర కెన్నిసారులో మనకు వాగ్దానము లొసంగుటయు, వానిని భిన్నముచేయుటయు మనము కళ్లార జూచియుంటిమి గదా? ఇట్టి వాగ్దానములు గావించి మరియొకసారి ప్రభుత్వమువారు మనలను మోసపుచ్చకుందురు గాక!

ఆంగ్లేయుల హ్రస్వ దృష్టి

బ్రిటిష్‌వారి విదేశాంగ పద్ధతులు చాల హ్రస్వదృష్టిపై నాధారపడి యున్నవి. ఈ హ్రస్వదృష్టియే అన్నిటికంటె బ్రిటిషు వారికి నష్టము కలిగించినది. బ్రిటిషు రాజకీయవేత్తల కింకను ఈ హ్రస్వదృష్టి అవరించియున్నది. ఇండియా సహాయముతో బ్రిటనును రక్షించుటకు వారు సంకల్పించుచున్నారు. కాని అస్వతంత్రముగా నున్న భారతదేశము ఇంగ్లండుకు గాని, మరియే దేశమునకు గాని యెట్లు తోడ్పడగలుగును?

జాతీయ ప్రభుత్వము

మొదట భారతదేశము తన్ను దాను రక్షించుకొనవలసి యున్నది. సర్వాధికారములు కల తాత్కాలిక జాతీయ ప్రభుత్వ మేర్పడవలెనని హిందువులును, మహమ్మదీయులును కలిసి కోరినచే భారతదేశము తన్ను దాను రక్షించుకొనగలదు. ఆపత్సమయములో ప్రతి దేశమందు యిట్టి పద్ధతే అవలంబింపబడుచున్నది. 1935 సం॥ పు ఇండియా ఆక్టులో కొన్ని మార్పులు చేయుచో ప్రస్తుత రాజ్యాంగవిధానము ననుసరించి కేంద్రమున తాత్కాలిక జాతీయ ప్రభుత్వ మేర్పరుపవలసును. కాని ఈ ప్రభుత్వమునకు సంపూర్ణాధికారములుండవలెను. ఈ యుద్ధము పూర్తియైన తరువాత ఈ తాత్కాలిక జాతీయ ప్రభుత్వము బ్రిటిషు ప్రభుత్వమువారి అధికారమునకు లోబడనిదై భారతదేశ స్వాతంత్ర్య ప్రతిపత్తికి తగిన రాజ్యాంగవిధానము నేర్పరుచుటకుగాను ఒక ప్రజాప్రతినిధిపరిషత్తును సమావేశపరచును.

ఈ ప్రభుత్వకర్తవ్యములు

భారతీయులకు ఆయుధసంపత్తి కలుగజేయుటయు, మనయెడల అభిమానముగల విదేశరాజ్యములతో సంధులుచేసుకొని భారతదేశమును రక్షించుకొనుటయు ఈ తాత్కాలిక జాతీయ ప్రభుత్వముయొక్క ప్రథమకర్తవ్యమై యున్నది. ఈపనులు చేసినచో దేశములో అంతఃకలహము లేక మనము భయపడవలసిన అవసరములేదు. ఐరోపాలో నాజీలు గెలిచినందువలన కలుగు ఉపద్రవమునకుగూడ మనము వెరువ పనిలేదు. భారతదేశము తన్ను దాను రక్షించుకొనగలిగి పక్కనుండు యితరరాజ్యములకు సహాయము చేయగలుగును.

కావున మొదట అన్నిఅధికారములు భారతప్రజలకు సంక్రమించునట్లు చూడవలెను. సంపూర్ణాధికారములుగల జాతీయప్రభుత్వమునకు ప్రయత్నింపవలెను. హిందువులును, మహమ్మదీయులును ఈకోర్కె కోరుచో బ్రిటిష్‌వారు నిరాకరింపజాలరు. ఇందువిషయమై కాంగ్రెసువారు, లీగువారు అంగీకరింపలేరా? వారు కలియుచో భారతదేశము రక్షింపబడినదగును.

దురదృష్టవశమున ఈకోర్కె నిరాకరింపబడుచో భారతీయులు పోరాటము ప్రారంభించుటకన్న గత్యంతరములేదు.

భారతదేశము అస్వతంత్రముగా నున్నసమయమున, ఆదేశముయొక్క ద్రవ్యమును, మనుష్యులను తీసుకొను ప్రయత్నమును చేయరాదని నేను బ్రిటిష్‌ప్రభుత్వమునకు హెచ్చరించుచున్నాను. గాంధిగారి అనునయ వాక్యములనుగాని, గాంధి అనుచరుల వాక్యములనుగాని బ్రిటిష్‌వారు వినరాదు రాజీ, సహాయము చేయుపద్ధతి అవలంబింతుమని గాంధి మున్నగువారనినప్పుడు వారు భారతప్రజల అభిప్రాయమును ప్రకటించుటలేదు. రాజీలు జయముగాంచుచుండుటచేత, ప్రస్తుత యుద్ధము సామ్రాజ్యరక్షణకై గావింపబడుచున్న యుద్ధముకాదని యనుట నిస్సారము. ఈవాదమివ్వరిని మోసపుచ్చజాలదు.

అస్వతంత్రభారతదేశముయొక్క సహాయముతో బ్రిటిషుప్రభుత్వమువారు ఇంగ్లాండును రక్షింపప్రయత్నించుచో కలుగునష్టములను బ్రిటిషు ప్రభుత్వమువారు నెమ్మదిగా విచారింపవలెనని కోరుచున్నాను ఇందువలన బ్రిటిషువారికి లాభముండదుగాని భారతీయులకుమాత్రము విశేషనష్టము కలుగును. స్వతంత్రభారతదేశము తన్ను దాను రక్షించుకొని యితరులను రక్షింపగలుగును. మన మెంతప్రార్థించినను బ్రిటిషురాజకీయవేత్తలు రాజకీయపరిజ్ఞానముతో ప్రవర్తింపనిచో మహాత్ము డేమిచెప్పినను సరే ఇండియాప్రభుత్వమువారి క్రొత్తపద్ధతికి మేము సహాయము చేయజాలము.” (అ. ప్రె)

సింధుప్రధాని

కాంగ్రెసధ్యక్షుని ఆహ్వానముపై ఢిల్లీ పోవుట

కరాచి, జూన్ 8:—

ఢిల్లీలో 13 వ తేదీ జరుగు సమావేశములో పాల్గొనుటకుగాను కాంగ్రెసధ్యక్షుని ఆహ్వానముపై సోమవారమునాడు సింధుప్రధాని బుందాలీ ఖానుగారు ఢిల్లీబయలుదేరి పోవుచున్నారు. అర్థికమంత్రి అబ్దుల్ మజీదుగారు వెంటనుందురు. (అ.ప్రె.)

పోలీసు పరిపాలన

కార్పొరేషనుల వశమొనరింప వలెను

మేయర్ల సమావేశమునకు తీర్మానం

కరాచి, జూన్ 8:—

ఆగస్టులో జరుగనున్న మేయర్ల సమావేశములో కార్పొరేషనులకు పోలీసుశాఖపై అధికారమియ్యవలెనను తీర్మానము కార్పొరేషను సభ్యులకు కార్యనిర్వాహకాధికారము లియ్యవలెనను తీర్మానము చర్చింపబడును. (అ. ప్రె.)

స్థానికసంస్థల ఎన్నికలు

సం. రా. ప్రభుత్వము వాయిదావేయుట

యుద్ధసమయమున ఎన్నికలకు వీలులేదు

లక్నో, జూన్ 8:—

యుద్ధసమయమున ఎన్నికలు జరుపుట వాంఛనీయముకాదని అభిప్రాయపడి సంయుక్తరాష్ట్రగవర్నరు న్యూనిసిపాలిటీల జిల్లాబోర్డుల ఎన్నికలను ఒకవీడాదిపాటు వాయిదావేసెను. ఈ డిసెంబరులో ఎన్నికలు జరుగవలసియుండెను. (అ. ప్రె)

యుద్ధబుణము

సంతృప్తికరముగా వసూలగుచున్నది

సిమ్లా, జూన్ 8:—

సామాన్యుల కందుబాటులోనున్న బుణపత్రములగు డిఫెన్సుసేవింగ్సు సర్టిఫికేట్లను చాలమంది కొనుచున్నారు. బుణము పుష్కలంగా లభించుచున్నది. వీటిని అమ్ముకమునకు పెట్టినది గురువారమే గనుక ఎంతవిలువగల సర్టిఫికేట్లమ్ముడుపోయెనో ఇంకను ప్రకటించలేదు. వీటిని కొనువారికి ఎక్కువవడ్డీ ఎక్కువలభించును గనుక కొనుటకు మంచి ఆకర్షణ కలుగుచున్నది. (అ. ప్రె.)

సత్యాగ్రహశిబిరములో కట్టుబాటు

కరాచి, జూన్ 8:—

సత్యాగ్రహ శిక్షణశిబిరమున కాలస్యంగా వచ్చినందుకుగాను ఒక ప్రసిద్ధ కాంగ్రెసువాదికి శిబిరమునట్టు మూడు సార్లు పరుగెత్తి రావలసినదని శిక్షవిధించిరి. ఆ శిక్షను అతడు సంతోషపూర్వకంగా స్వీకరించెను. (అ. ప్రె.)

మిత్రమండలివారికి అమెరికా విమానములు

అడిగిన 8000 లో 2 వేలు సరఫరా చేయబడినవి

న్యూయార్కు, జూన్ 8:—

ఇంతవరకు అడిగిన 8 వేల విమానాలకుగాను ఈవరకే 2 వేలకుపైగా సరఫరాచేయబడినవని మిత్రమండలి కొనుగోలు కమీషనుప్రతినిధి తెలిపెను. వడిగల పోరాట, బాంబరు విమానములకు మిత్రమండలివారిచ్చిన ఉత్తరువు 2500 లక్షలపౌను లనుచున్నవి.

కర్టిసు “క్రేటు-ఇ” యంత్రములు జర్మను యంత్రములకన్న క్రొత్తరకము అని హెరాల్డు ట్రైబ్యూను తెలుపుచున్నది. ఇవి యుద్ధరంగములకు వెళుచున్నవి. వీటిని మంచిస్థితిలో ఉంచుటకు పనివారు 24 ఘంటలు పనిచేయుచున్నారు.

ఫోర్డుగారు చెప్పినమాట

వాషింగ్టను, జూను 8:—

వేటవిమానములలో అతివడిగల ఒకదానిని తనికీచేయాలని ఫోర్డుగారు కోరుటవల్ల అటువంటికొకటి సోమవారంనాడు ఫోర్డుఫాక్టరీకి పంపబడునని సహాయ యుద్ధకార్యదర్శి జాన్సనుగారు చెప్పిరి. అవసరమైతే దినానికి వేయి విమానాలు తయారుచేయగలనని ఫోర్డుగారు ఇటీవల చెప్పినమాటను వారు నిలబెట్టుకొనగలరా యని సైన్యశాఖ తెలుసుకొనుచున్నదనికూడ జాన్సనుగారు చెప్పిరి.

పెర్షింగు సేనాని విజ్ఞప్తి

గత మహాసంగ్రామమున ఫ్రాన్సులో అమెరికను సర్వసేనానిగ నుండిన పెర్షింగు సేనానిగారు ఒక ప్రకటనచేస్తూ, విమానములు, ఫిరంగులు, తుపాకులు, మందు, ఆహారము, బట్టలు, వైద్యవస్తువులు సమస్తము అపరిమితముగా మిత్రమండలికి పంపవలసినదని యూనైటెడుస్టేట్సును కోరుచున్నారు. “మిత్రమండలివారు మన ప్రథమ శ్రేణిని రక్షిస్తున్నారు. యుద్ధఫలితము మనకు చాలా ముఖ్యము” అని ఆయన చెప్పెను.

ఇంగ్లాండు-ఫ్రాన్సు-బెల్జియం ఒడంబడిక

ధనసంబంధమైనది

లండను, జూన్ 8:—

తమ ధనసంబంధములను సరిచేయుటకుగాను ఇంగ్లాండు, ఫ్రాన్సు, బెల్జియములకు జరిగిన ఒడంబడిక నిన్న సంతకము చేయబడినదని బ్రెజరీవారు ప్రకటించుచున్నారు. 4-12-1939 నాటి ఫ్రెంచి, బ్రిటిషు ఒడంబడికకు ఇది అనుగుణ్యముగా నున్నది. ఈ రెండుదేశములకు ధనవిషయమునగల సంబంధమున బెల్జియము ఇందు మూలముగ చేర్చుకొనబడుతున్నది.

ఈ రీతిగనే నెదర్లాండ్సు ఒడంబడిక జరుగును. యెప్పుడు సంతకమయ్యేది త్వరలోనే తెలుపబడును. (రూటరు)

స్విట్జర్లాండులో విమాన యుద్ధము

రెండు స్విస్సు, రెండు జర్మను విమానములు కూలుట

బెర్నె, జూన్ 8:—

స్విట్జర్లాండుదేశములో ఇవాళ జరిగిన విమాన పోరాటములలో రెండు స్విస్సు విమానములు, ఒక జర్మను విమానము కూల్చబడినవి. ఒక స్విస్సు విమానము ఎంట్రూజా లేవుదద్ద బలవంతముగా దిగవలసి వచ్చినది. వైమానికులకు గుండుదెబ్బలు తగిలినవి. రెండోవిమానము బియెన్నిదగ్గర కూలినది. పైలటుకు తీవ్రముగా గాయమయినది. లూసెర్నుజిల్లాలో ట్రెంగెన్‌వద్ద ఒక జర్మను బాంబరు కూల్చబడినది. అందులోని వైమానికులిద్దరు పట్టుకొనబడిరి.

మరొక జర్మను బాంబరు సాల్యూ సాల్గూకెట్టణమునద్ద విమానధ్వంసక ఫిరంగులచే కూల్చబడినది. అందులోని ఇద్దరు పట్టుకొనబడిరి.

ఆస్ట్రేలియా యుద్ధకృషి

నౌకానిర్మాణము, మందుసామగ్రి ఉత్పత్తి

(రూటరు)

లండను, జూన్ 8:—

ఆస్ట్రేలియా యుద్ధకృషి గురించిన వివరములను డొమినియను కార్యాలయమువారు ప్రకటించినారు. ఇది ఆస్ట్రేలియా నౌకాదళమునకును నావలను నిర్మించుట, బ్రిటిషు నావలలో పనిచేయుటకు నావికులను తయారుచేయుట, మందు సామగ్రి ఉత్పత్తి త్వరగా చేయుటగా నున్నది.

ఆస్ట్రేలియా తన మందు ఫాక్టరీలను పెద్దవి చేసి, బాంబులను, నీటిగుండ్లను, మందుగుండులను తయారు చేస్తున్నది. ప్రభుత్వ ఆయుధ ఫాక్టరీ టెను తుపాకులను తయారుచేయును. తక్కిన ఫాక్టరీలు విమానధ్వంసక ఫిరంగులు, కవచిత మోటార్లు, మరిఫిరంగులు తయారుచేయును. సిడ్నీలో 30 లక్షల పౌనల ఖర్చుతో ఒక డాకు నిర్మించబడును. కోస్తావావ “మాసుండా” (9000 టన్నులు) త్వరలో ఆస్పత్రి నావగా మార్చబడును. అందు 332 మంది రోగులకు, 80 మంది సిబ్బందికి తావుండును.

వైమానికవీరులకు విక్టోరియా క్రాసులు

బహుమతినందినవారిద్దరు కనబడుటలేదు

(రూటరు)

లండను, జూను 8:—

బెల్జియంలో శత్రువు ముందుకు సాగడానికి పనికివచ్చుచుండిన ఒక కాలువమీది వంతెనను కూల్చి నాశనముచేసిన అయిదువిమానాలజట్టులో మాండునడచిన విమానమునకు పైలటుగానుండిన ఫ్లయింగుఆఫీసరు డోనాల్డు ఎడ్వర్డు మార్లండుకున్నూ, అందులోనే అబ్జర్వరుగానుండిన సార్జెంటు థామస్ గ్రేసున్నూ విక్టోరియాక్రాసులు బహూకరింపబడినవని విమానమంత్రివర్గమువారు ప్రకటించుచున్నారు. ఆకాశతెనను నాశనము చేయుటలో కలిగిన జయమంతా మార్లండు, గ్రేసాహసమువల్ల కలిగిన దన్నారు. ఆవనిమీద వెళ్లిన అయిదువిమానాలలో ఒకటే తిరిగివచ్చినది. మార్లండు, గ్రే కనపడుటలేదు.

డిస్టింగ్విషుడ్ ఫ్లయింగుక్రాసు 28 ఏండ్ల వాడైన కెనడా ఫ్లయింగుఆఫీసరు ఆలివ్‌డోనాల్డుకున్నూ, స్కాట్లాండువాడైన డేవిడ్ ప్రైడుకున్నూ బహూకరింపబడినవి.

డిస్టింగ్విషుడు ఫ్లయింగుమెడలు న్యూకాజిలువాడైనబ్రయన్ గ్రేకు బహూకరింపబడినది.

లండను, జూన్ 8:—

నేడు రుమేనియా రాజు కారోలు గద్దెనెక్కిన పదవ వార్షికోత్సవము. అయినా రాజుగారి ఆజ్ఞప్రకారము రుమేనియాలో ఉత్సవములు జరుపబడలేదు. (రూటరు)

విండ్సరు ప్రభువు

ఉద్యోగము మానలేదు

(రూటరు)

లండను, జూన్ 8:—

విండ్సరు ప్రభువుగారు తమ సైనికోద్యోగమునకు రాజీనామా యిచ్చి రనువార్తలో నిజమేమీ లేదు. వారు ఇటలీ సరిహద్దున నున్న ఫ్రెంచి సైన్యములను పరిశీలించుచున్నారు. త్వరలోనే తమ ప్రధాన కార్యస్థానమునకు రాగలరు

ఫ్రెంచి విదేశ ప్రతినిధులు

పారిసులో సమావేశ మగుట

లండను, జూన్ 8:—

ఫ్రాన్సు ప్రతినిధులుగా విదేశములలో నుండే మంత్రులు ఇవాళ పారిసులో సమావేశమైనారు. సభానంతరము ఇవ్వబడిన ప్రకటనలో సైన్య, రాజకీయ పరిస్థితులు చర్చింపబడినవని మాత్రమే తెలుపబడినది. (రూటరు)

శత్రుస్థానములకు నష్టములు

బ్రిటిషు విమానములు బాంబులు వేయుట

(రూటరు)

లండను, జూన్ 8:—

నిన్నపగలంతా, నిన్నరాత్రికూడా బ్రిటిషు బాంబరువిమానములు పేపదేశశత్రుయానమార్గములపైనను, మందుసామగ్రి, పెట్రోలుఉగ్రాణములపైనను, సేనానివహములపైనను, కవచితయుద్ధ మోటారులపైనను బాంబులువేసి దెబ్బతీసినవి. హిర్సను గర్గ రైలుకూడలికి నష్టము కలిగినది. పైనికస్థానములపై మరఫిరంగులు ప్రేల్చబడినవి. ఆబివిల్లిదగ్గర అనేక ప్రేలుళ్లు జరిగి మంటలు తేచినవి. విమానాశ్రయమునకు విస్తారంగా నష్టము కలిగినది. బరువు బాంబుల్లు జర్మనీ వాయవ్యభాగమున మిలిటరీ లక్ష్యములపై దెబ్బతీసి, అన్ని భద్రముగా తిరిగి వచ్చినవి. బ్రిటిషు పోరాట విమానములచే 17 జర్మను విమానములు నాశనము చేయబడినవి. మన పోరాటవిమానములలో 12 కనబడుటలేదు. ఇవాళ, శత్రుమోటారు దళములకు మధ్యరకం బాంబుల్లు గొప్ప నష్టము కలిగించినవి. అని విమాన మంత్రివర్గప్రకటన చేయబడినది.

పై ప్రకటనను విపులపరుస్తూ, ప్రకటింపబడిన వార్తా కరపత్రములో టెటర్‌పోర్టుకు, ఏమియన్సుకు మధ్య యుద్ధక్షేత్రమునకు వెనుకభాగమున నున్న శత్రుమోటారు సైన్యదళములు, సేనానివహములపై బ్రిటిషుబాంబుల్లు కొంచెము విరామముతో పదేపదే దెబ్బతీసినవి. శత్రుసైన్యములు కూరుచుండిన పట్టణములు, పల్లెలుకూలి, మండిపోయినవి సోమునదికి, బ్రెస్లీకిమధ్యనున్న ఏనైన్సువద్ద, శత్రువు పెద్దసైన్యమకొముగా చేసినచోట, మూడు నిమిషాలలో 800 కు పైగా నిప్పుబాంబులు వేయబడినవి. మియాన్నేదగ్గర ఆయువుపట్టు రస్తాలను అడ్డగించడానికి ఇండ్లు కూల్చబడిన విస్ఫోటనమున బాంబులువేసి, నేరుగా దెబ్బతీసినవి.

కెనడా సైనికులను రాజుగారు తనిఖీ చేయుట

లండను, జూను 8:—

ఆల్డరుషాటు కమాండుకు చెందిన సైనికులను రాజు, రాణి గార్లు తనిఖీచేసినప్పుడు వ్యక్తులైన కెనడా సైనికులు వారినిచూచి హర్షధ్వనులు చేసిరి. రాజు, రాణి కలసి, ఇంగ్లాండులో నున్న కెనడా సైన్యములను పరిశీలించుట ఇదే మొదటిసారి.

సోమునది వంతెనల నాశనము

శత్రుల మోటారు సైన్యములపై బాంబులు

వాయువిమాన మంత్రివర్గ ప్రకటన

పారిసు, జూన్ 9:—

వాయువిమాన మంత్రివర్గమువా రిట్లు ప్రకటించుచున్నారు:—

నిన్నరాత్రి అంతా సోమునది మీదనున్న చిన్నవంతెనలను నాశముజేయుటే ముఖ్యమైన పనిగా జరిగినది. విమానములు క్రిందివరుసగా వచ్చి యీ నాశన కార్యములు చేసినవి. శత్రువుల మోటారు సైన్యనివహములపై మా సైన్యములు బాంబులను వేసి చెడగొట్టినవి. సప్లయిలు రాకుండా చేసినవి. పగలల్లాగూడా శత్రువు మోటారుసైన్యములపై బరుసగా బాంబులువేసి నడువకుండా నాశముచేసినవి. వందలకొలదిటన్నుల మంటవస్తువులు శత్రునివహములపై వేయబడినవి. విమానములనుండి మోటారుసైన్యములపై నెదురొక్కను చుండగా శత్రువు రోడ్డు విడిచిపోయెను లేదా నాశన మయ్యెను. (రాయిటరు)

“కొరింతియా” ప్రయాణీకులు

200 మంది రేవుచేరిరి

లండను. జూన్ 9:—

కొరింతియా స్టీమరులోని ప్రయాణీకులు, ఉద్యోగులు 200 మంది నిన్న రాత్రి ఒక యుద్ధనౌకలో రేవుచేరిరి. వేరొక స్టీమరులో ఇంకో 100 మంది రానున్నారు. కొరింతియా టార్పెడో దెబ్బతగిలినాక కొంతసేపు తేలుచుండెను. నావికులు రెండు యుద్ధ నౌకలలోనికి మార్చబడిన పిమ్మట, దానిని ఒక రేవునకు చేర్చ ప్రయత్నములు జరిగెను. కాని ఇంతలో క్రమేణ మునుగుచుండగ త్రాళ్లు కోయబడెను. (రూటరు)

బ్రిటిషు తీరాన జర్మను విమానం

లండను, జూను 9:—

దక్షిణతీరాన ఒకపురమునందు నెర్చిలైటులు ఒక జర్మను విమానాన్ని కనిపెట్టినవి. వెంటనే ఫిరంగులు దానిపై ప్రేల్చబడినవి.

సముద్ర తీరమున200 అడుగుల ఎత్తునుండియే ఒక విమానం బాంబులు వేసిందని ఒక మోటారు నడుపువాడు తెలిపెను.

పారిసులో మూడుసార్లు

పారిసులో విమానాలను కొట్టే ఫిరంగులు నిన్నరాత్రి మూడు సారులు పనిచేసినవి.

ఆర్జెంటైనులో పంచమ పంక్తి

ప్రభుత్వచర్య

బుయెనాస్ ఐరెసు, జూన్ 8:—

ఆర్జెంటైను తాటస్థ్యమును నీరసపరచగల చర్యలు జరగకుండా చేయుటకుగాను ఒక బిల్లును చేంబరువారు 128—8 వోట్లతో ఆమోదించిరి. ఈ బిల్లు పంచమపంక్తివారిపై ఉద్దేశింపబడినది.

అమెరికా రక్షణ వ్యయం

వాషింగుటను, జూను 9:—

దేశరక్షణ ఖర్చులకుగాను 100,000,000 డాలరులు క్రొత్తపన్నుల మూలమున వసూలు చేయుటకు ప్రతినిధులసభ ఉపసంఘం వారు అంగీకరించిరి.

7,50,000 పౌనుల విలువగల ఫిరంగినుండ్లు తయారు చేయుటకు మిత్రమండలి కొనుగోలు సంఘంవారు తమకు అర్డరు పంపిరని పెన్సిల్వేనియాలోని పులుమను స్టాండర్డుకారు కార్పొరేషనువారు ప్రకటించిరి. (రూటరు)

బెల్జియంనేన తిరిగి యుద్ధానికి పోవును

పారిసులోనున్న బెల్జియం ప్రధానమంత్రి పియర్లాటుగారు, బెల్జియంనుండి మరలివచ్చిన సైనికదళములు కొన్ని తిరిగి యుద్ధానికి పోవుచున్నవని ప్రకటించిరి. (రూటరు)

స్విజరులండులో విమానయుద్ధం

బెర్లిను, జూన్ 9:—

స్విజరులండుపై అనేకచోట్ల విమానయుద్ధములు జరిగినట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి. 6 జర్మను విమానాలు ఒక స్విజరులండు విమానాన్ని ఎదుర్కొన్నవి. అది పడిపోయి అందలి ఉద్యోగులు యిరువురు చనిపోయిరి. ఇది పోరెంటురీ అను గ్రామంపై జరిగింది. తరువాత జర్మను విమానాలు పైనునిలిచియరు గ్రామముపై ఎగిరినవి. ఒక స్విసువైమానికుడు గాయపడి తప్పించుకొని యంత్రాన్ని దింపగలిగెను.

జర్మను విమాన మొకటి బలవంతాన దిగవలసి వచ్చెను. అందలి వారిరువురు నిర్బంధించబడిరి. లుంబెర్గు కాంటను వద్ద దిగిన జర్మను విమానం కాల్చివేయబడెను. (రూటరు)

స్థానికవార్తలు

నేటి ఎండవేడిమి

అత్యధికోష్ణం	100 0 డిగ్రీలు
అల్పోష్ణం	82 5 డిగ్రీలు

పరశువాకం గాయకసంఘం:—

ఈ సంఘయాజమాన్యాన రేపు10-వ తేదీనుంచి ప్రతిరోజు రాత్రి 9 గంటలనుండి 11గంటలదాకా గంగాధరేశ్వరస్వామి కోవిలలో వసంతోత్సవ సందర్భంలో పాటకచ్చేరీలు జరుగుతయి. రేపు ఆరణి దామోదరాచారిగారు పాడుతారు.

మద్రాసుకు యుద్ధ కమిటీ

17 వ తేదీ నియమింపబడును

మదరాసు, జూను, 8:—

వైస్రాయిగారి ఆదేశము ననుసరించి యుద్ధ కమిటీని ఏర్పరుచుటకుగాను మద్రాసు గవర్నరు సర్ ఆర్థరుహోపుగారు ఉదకమండలంనుండి 17 వ తేదీ మద్రాసుకు వచ్చి ఆ కమిటీని నియమించుటకుగాను ఆనాడు సాయంత్రం జరుగుసమావేశమున కధ్యక్షత వహింతురు. మద్రాసురాష్ట్రీయ యుద్ధకమిటీలో సభ్యులుగా పనిచేయవలసినదని అధికార ఆనధికార ప్రముఖుల కాహ్వానము పంపబడినట్లు ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది జిల్లాయుద్ధ కమిటీలను నియమింపవలసినదిగ జిల్లా కలెక్టరుల కుత్తర్వులు జారీచేయబడినవి.

కుక్కలను బహిరంగంగా చంపరాదు

ప్రభుత్వంవారి ఉత్తర్వు

మద్రాసు, జూను 8:—

ఒకకుక్కను వీధిలో బడితెలతో బాదించినట్లు తెలియవచ్చుటచేత ఇకనుండి అట్లుచేయరాదనియు, నియమితమగు గదులలో విద్యుచ్ఛక్తి ప్రసారమువల్లగాని, సైనోగ్యాసువల్లగాని చంపుట ఉచితమనియు మద్రాసు ప్రభుత్వంవారు స్థానిక సంస్థల కార్యనిర్వాహకార్థులకు తెలియజేసిరి.

ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారము

మదరాసు, జూన్ 7 —

పై భాండాగారమునకు గత మాసమున 276 చదువరులు వచ్చి 576 గ్రంథములను పరిశీలించిరి

మదరాసు ముద్రణాలయ పనివారల యూనియను

మదరాసు, జూన్ 7:—

శ్రీ కే. జయరామ శెట్టి అధ్యక్షతను పై యూనియను సభ నిన్న సాయంకాలము లోన్ స్క్వయరులో జరిగినపుడు యీ క్రింది తీర్మానములు గావింపబడెను.

యుద్ధంవల్ల ఆహార పదార్థముల ధరలు ఎక్కువై పోయినందున పనివాండలకు హెచ్చు ధరల ఆలవెన్సులను యజమాను లిచ్చునట్లు ప్రభుత్వము చేయవలెనని కోరబడెను.

విచారణలేక ఇండియా రక్షణచట్టమునుక్రింద నిర్బంధింప బడియుండే శ్రీ యస్. వి. ఘాటేగారు అనారోగ్యముగా నుండుటచేత వారిని వెంటనే విడుదల చేయవలెనని ప్రభుత్వము కోరబడెను.

ఉత్తర ఆర్కాడుజిల్లా రాజకీయ మహాసభ

మదరాసు, జూను 7:—

ఉత్తర ఆర్కాడుజిల్లా రాజకీయ మహాసభ వేలూరులో జూను 14 తారీఖున జరుగును. శ్రీమతి సరోజినినాయుడుగారు సమావేశమును ప్రారంభించుటకు అంగీకరించియున్నారు. ఆ సందర్భమున శ్రీ సి రాజగోపాలాచారియార్ గాని, లేక డా॥ టి. యస్. యస్. రాజన్ గారుగాని అధ్యక్షత వహింతురని ఊహింపబడుచున్నది. జనాబ్ అబ్దుల్ సత్తార్‌సాహేబుగారు జాతీయపతాకోత్సవము జరిపెదరు. (అ. ప్రె.)

మైసూర్ కాంగ్రెసువాదికి శిక్ష

బెంగుళూరు, జూను 7:—

మైసూర్ కాంగ్రెసువాది అసు ఎం. మహాబలరావుగారికి రాజద్రోహనేరముక్రింద మైసూరు సిటీ మేజిస్ట్రేటు విధించిన ఏడ్నర్థపు శిక్షను 6 నెలలు కఠిన శిక్షగను 500 రూపాల జరిమానాను 200 కును అతి చెల్లింపనిచో మరి మూడు నెలలు శిక్ష అనుభవించునటులను మైసూర్ ప్రధాన న్యాయమూర్తి తగ్గించుచూ తీర్పునిచ్చిరి.

మైసూరు ఋణసహాయ చట్టం

బెంగుళూరు, జూను 7:—

మైసూరులో ఋణనివారణ సహాయక చట్టమును బ్రిటిష్ ఇండియా చట్టనిబంధనల నాధారముగ గైకొని సవరణలు గావింపవలెననియు పరిష్కారము పూర్తిగ నిర్బంధ మొనర్పరాదనియు పంస్థానములో ఋణసహాయచట్ట మెటుల పని చేయుచున్నదో విచారించుటకు నియమింపబడిన ప్రత్యేకాధికారి ప్రభుత్వమునకు తన నివేదికలో సూచించెను.

మాతృభాషలో బోధనము

ప్రమాణమైన సాంకేతికపద నిర్ణయము

ప్రభుత్వమువారు ఉపసంఘమును నియమించుట

ప్రభుత్వమువా రిట్లా ప్రకటిస్తున్నారు:—

చెన్నపట్నం, జూను 8:—

హైస్కూలు ఫారాలలో భాషేతర విషయాలన్నింటిని మాతృభాషలో బోధించటానికి గల అవకాశాలను విస్తరింపజేస్తామనే ఉద్దేశాన్ని 1938 సంవత్సరారంభంలో ప్రభుత్వంవారు ప్రకటించారు. ఈ పని జరగాలంటే యీ రాష్ట్రంలోని భాషలన్నింటిలోను తగినటువంటి వాచకపుస్తకాలుండాలనే విషయం ముఖ్యంగా కనబడ్డది. కాని తగిన పుస్తకాలను తయారు చేయుద్దామంటే ముందే ఒక కష్టం కనబడుతున్నది. సాంకేతిక శాస్త్రశబ్దాలన్నిటికీ ఒక ప్రమాణంగాను, సర్వత్ర ఒకేరీతిగా ఉపయోగించేటట్లుగాను పర్యాయపదాలు లేకుండా వచ్చినయి అదివరలో ప్రమాణశబ్దాలను తయారు చేయటానికి చేసిన ప్రయత్నాలేవీ పూర్తిగా సఫలంగా లేవు. అందు చేత యీ విషయంలో యింకా పరిశోధన చేయాలని ప్రభుత్వంవారు ఆలోచించి సమర్థులైనవారి నొక ఉపసంఘంగా నియమించటానికి నిశ్చయించుకొన్నారు. అందులో యీ క్రిందివారు సభ్యులుగా ఉంటారు. వారు యీ రాష్ట్రంలోని దేశభాషల్లో సర్వాంగీకారసిద్ధంగా సాంకేతిక శాస్త్రశబ్దాలను ప్రమాణంగా ఉండేటట్లు చేయటానికి దగిన సూత్రాలను నిర్ణయించవలసిఉంటుంది. ఆ సభ్యులెవరనగా:—

1. రై. ఆ. వి. యస్. శ్రీనివాసశాస్త్రి, పి. పి. సి, హెచ్. యం. యల్. సి. (అధ్యక్షులు)
2 డా॥ సి. ఆర్. రెడ్డి యం. యల్. సి. ఆంధ్రవిశ్వవిద్యాలయం, వైస్‌ఛాన్సలరు.
3. మిస్టరు ఆర్. యం. ప్లాతాం సి. ఐ. ఇ. డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్.
4. మిస్టరు 'ప్లాగ్' మద్రాసు మాక్మిలన్ అండు కంపెనీ.
5. మిస్టరు ఏ. డానియలు గుంటూరు క్రిస్టియనుకాలేజి హైస్కూలు హెడ్‌మాస్టరు.
6. శ్రీ టి. సూర్యనారాయణ రాజమండ్రి ఆర్ట్సుకాలేజి ప్రిన్సిపాలు.
7. విద్వాన్ జి. జే. సోమయాజి, ఆంధ్ర విశ్వవిద్యాలయం.
8. మధుర తమిళసంఘ ప్రతినిధి.
9. శ్రీ యస్. వెంకట్రామఅయ్యరు, హెడ్‌మాస్టరు, కాలికటు జామరిన్ కాలేజి హైస్కూలు,
10. టి. రామపిమరోడి, మంగళూరు గవర్నమెంటుకాలేజి హైస్కూలు, కమర్షలు ఇన్స్ట్రక్టరు.
11. మిస్. కౌసల్య, మద్రాసు క్వీన్ మేరీసు కాలేజి లెక్చరరు.
12. శ్రీ రావుబహదూరు యం. సి. యస్. అనంతపద్మనాభరావు, ఫిజిక్సుప్రొఫెసరు రిటైర్డు
13. డా॥ మహమ్మదుఅబ్దుల్‌హక్, మద్రాసు గవర్నమెంటు మహమ్మడన్ కాలేజి ప్రిన్సిపాల్.
14. శ్రీ వి. రాజగోపాలఅయ్యరు, కొల్లిమలు (తోయంబుత్తూరుజిల్లా) బోర్డు హైస్కూలు హెడ్‌మాస్టరు.
15. ప్రొఫెసరు కే. స్వామినాథన్ మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి అడిషనలు ఇంగ్లీషు ప్రొఫెసరు (కార్యదర్శి)

విచారణాంశములు

ఈ ఉపసంఘం విచారించవలసిన అంశమేమనంటే:

1. (అ) దక్షిణ భారతదేశ భాషల్లో ఇప్పుడు వాడుకలో ఉన్న విదేశీ సాంకేతిక పదపర్యాయపదములు విద్యాప్రయోజనాల కెంతవరకు పనికి వస్తవి, అంగీకారార్హములుగా ఉంటవి.

(ఆ) దక్షిణ భారతదేశ భాషలలో ఇంగ్లీషు సాంకేతిక పదాలకు సరియైన పర్యాయ పదాలు లేనప్పుడు పాఠశాలలో ఏయే యింగ్లీషు పదాలనే ఉంచటం మంచిదా?

2. లేకపోతే, దక్షిణ భారతదేశ భాషలన్నింటిలోనుకొన్ని విదేశీయ శాస్త్రపదాలకు సరియైన పర్యాయపదాలను కొత్తవాటిని ప్రమాణమైన వాటిని తయారుచేయటం అవసరమా.

(3) పైన తెలిపిన అంశాలమీద చేసిన నిర్ణయాల విషయంలో ప్రచురణకర్తలకు గ్రంథకర్తలకు యేవిధంగా ఉత్తరువు లియ్యాలి.

(4) అవసరమైతే ప్రతిభాషకు సర్వసాధారణ సూత్రాలను వర్తింపజేయటానికి చిన్నచిన్న ఉపసంఘాలను నియమించాలని ఆలోచన ఉంది.

ఎగుమతి సలహా కౌన్సిలు

ఎగుమతి వర్తకులకు ప్రాతినిధ్యము

సిమ్లా, జూను 8:—

ఎగుమతి సంస్థలను రాలీ బ్రదర్స్ లిమిటెడ్, బొంబాయి డ్రెయిఫస్ కంపెనీలు ఎగుమతి సలహా కౌన్సిలులకు తమ ప్రతినిధులను పంపవచ్చునని ప్రభుత్వంవారు తెలియజేసిరి.

ప్రభుత్వంవారీక్రిందివారిని కౌన్సిలులకు నామినేటుచేసిరి:

"హరిదాసు లాల్జీ, ఆర్. ఎ. శివానంద మొదల్యారు, అబ్దుల్ హలీం ఘజ్నవీ, సర్దార్ బహదూర్ సర్ దాతార్‌సింగు, కుమారరాజాముత్తయ్య శెట్టియార్ గార్లు.

ఉన్ని ఎగుమతిచేయు వర్తకులకు ప్రత్యేకంగా కౌన్సిలులో ప్రాతినిధ్య మియ్యవలెనని కరాచి భారతీయవర్తక మండలివారు తంతి పంపిరి. ఏటా 3 కోట్లరూపాయల వున్ని కరాచి రేవునుండ ఎగుమతి యగుచున్నది. గనుక కరాచి వర్తకునే ప్రతినిధిగ నియమింపవలెనని వీరి భావము. (అ. ప్రె.)

దేశరక్షణ చట్టముక్రింద అరెస్టులు

సం॥-రా॥ కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘం చర్చించును

సిమ్లా, జూను 8:—

దేశరక్షణ చట్టంక్రింద సంయుక్తరాష్ట్రములో 300మంది, కాంగ్రెసువాదు లరెస్టుకుటవల్ల ఏర్పడిన పరిస్థితిని సంయుక్తరాష్ట్ర కాంగ్రెసు కార్యనిర్వాహకసంఘము జూను 15 వ తేది సమావేశ మగునపుడు చర్చించును. (అ. ప్రె)

ఏజన్సీఖద్దరు విక్రయము

అ. భా. చ. సంఘం ఆంధ్రశాఖ కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు.

శ్రీ వైశ్యరాజు శ్రీరామరాజుగారు(కొత్తూరు విశాఖపట్నంజిల్లా) అఖిలభారత చరఖా సంఘమునకే భృత్యపత్రముపొంది యీ సంవత్సరము 1-1-1940 తేదినుండి ఏజన్సీనిర్వయశాల నడుపుచున్నారు. వారు యీ సంఘమునకుపని చేయుచూ మిల్లుబట్టల వ్యాపారముగూడ చేయుచున్నట్లు వారి ఉత్తరములవల్లను, మా ఖాదీ యిన్‌స్పెక్టరుగారి రిపోర్టుల వలనను తెలియుచున్నది. గావున వారి ఏజన్సీ రద్దుచేయదమైనదని యింయుమూలముగా ఖద్దరభిమానుల కెల్లరకును హెచ్చరించదమైనది.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను మారకము

	లండను, జూన్ 8	
తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను- న్యూయార్కు	4 02-1/2	4.02-1/2
	టు 4.08½	టు -4 08½
లండను - పారిసుకు	176-1/2	176-1/2
	టు 176-¾	టు 176 ¾
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	86.25	86.25
,, మాంట్రియల్	4 43/4.47	4.4 /4.4
,, అమ్స్టర్‌డమ్	—	—
,, బ్రుస్సెల్సుకు	—	—
,, మిలాన్	70.00	—
,, జరకార్తా	17.95/17.95	17.95/17.95
,, బొంబాయి (కా)	1/6-81/32	1/6-81/32
,, బొంబాయి (ని)	1/6-1/32	1/6-1/32

వేరుసెనగ

(రూటరు) లండను, జూన్ 8

కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను L-s	కడపటిధర	నేటిధర
పా.	16-12-6	జూన్ —
	Quoted	Quoted
	16-12-6	జూలై —
	Quoted	Quoted

న్యూయార్కు దూది

న్యూ యార్కు, జూన్ 8 —

	కడపటిధర	నేటిధర
జూలై	9.48	9.55
మన్యరకము పోజరు	10.36	10 43
జూలై (క్రొత్తకంట్రాక్టు)	9.70	9.78
అక్టోబరు ,,	,, 8.62	8.69

(గామకము

అవిసెనూనె

లండను, జూన్ 8

	కడపటిధర	నేటిధర
బాట్టుతీసివది లండన్-హాంబ్రిడ్ వైటు అవిశనూనె	46/-	46/-

లండన్ ధాన్యాదులు

(రూటరు) లండను, జూన్ 8 —

బస్సు,	టోరియా	కడపటి	నేటిధర
లివర్‌పూలు	ట 16-0-0	జూన్-జూలై	16 0 0
	Quoted		Quoted

జమాదవుగింజలు బొంబాయి టన్ను

పా॥	19-15-0	జూన్-జూలై	19-15-0
	Quoted		Quoted

ప్రత్తిగింజలు

ఈజిప్టు నల్లనివి	8 2.6	జూన్-జూలై	8 2 6
	Quoted		Quoted

ఆంధ్ర దేశ వార్తలు

మదనపల్లి

జూను 4:—మదనపల్లి స్టేషనరీ సబుమేజస్ట్రీటు శ్రీ పి. పాపయ్యనాయుడుగారు, సుగాలి బుక్కా వెంకటిగాడు అనువాడు దొంగసారాయి తయారుచేసినాడని టౌనుపోలీసువారు కేసుపెట్టి యుండగ విచారణచేసి మన్యవిశేషపు చట్టము ప్రకారము నాలుగునెలల కఠినశిక్ష విధించిరి.

జూను 5:—యుద్ధముపేరిట ఆహారపదార్థముల వెలలు పెరిగిపోవుటను సరిశీలింపగోరి మదనపల్లె సబ్ కలెక్టర్ శ్రీ వి. వి. సుబ్రమణియన్ ఐ. సి. యస్. గారు ఈ డివిజనులోని మదనపల్లి, వాయల్‌పాడు, పుంగనూరు పట్టణములందలి ముఖ్యమైన వ్యాపారస్థులతో సంప్రతించిరి.

* * *

మదనపల్లి తాలూకా పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటపతి రావుగారు రామన్న అను 10 సంవత్సరముల పిల్లవానియొక్క మృతశరీరముపై శవపరీక్షచేయించి ఆకస్మాత్తుగ నీటిలోపడి మరణించెనని తీర్మానించిరి. మదనపల్లి తా॥ మల్లయ్య దేవరపల్లిలో యీ పిల్లవాడు బట్టెలోకను పట్టుకొని చెలువులో యీతనేర్చుకొనుచుండగ తోకపట్టు జారిపోయి మునిగిపోయెనట. (స్వ. వి.)

జమ్మలమడుగు

జూన్ 5:—గడచిన సోమవారము రాత్రి 9 గం॥ కలెక్టరుఆఫీసు గుమాస్తా శ్రీ పి. లక్ష్మయ్యగారి సోదరుడు శ్రీ పి. కృష్ణయ్యగారు తన స్నేహితులతో షికారుకు వెళ్లి వచ్చి, మామూలుగా భుజించి పడకపై శయనించి నుండే నిలుచుటచే అకాలముగా మరణించిరి. వీరి దేశాభిమానము నిరుపమానము. వీరి మరణమునకు వీరి కుటుంబమేగాక పౌరులుగూడ ఎంతయో విచారపడుచున్నారు.

కోట యువజనసంఘము, నిన్న సాయంత్రము పెన్నానదిగట్టున శ్రీ కె. సి. చిదంబరరావు వి. యం. గారి అధ్యక్షతక్రింద సమావేశమై కీ॥ శే॥ పి. కృష్ణయ్యగారి అకాలమరణమునకు విచారించుచు, వారి స్వాతంత్ర్యదీక్షకు కొనియాడుచు వారిఆత్మకు శాంతిగల్గుటకు శ్రీ దేవదేవుని ప్రార్థించి, వారికుటుంబమునకు సానుభూతిదెల్పిరి. (ఉ. వి.)

చీరాల

జూన్ 4:—గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటు తెనాలి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు బాపట్ల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గార్లు ఈవారములో యిచ్చట మకాం చేసి ఈవూరిపోలీసుస్టేషనులో వార్షిక తనిఖీ చేసిరి.

ఈరోజు తెల్లవారుజామున 2.30 గం॥లకు ఆకాశము అంతా ఆకస్మికముగ మబ్బువేసి ఘోరమైన గాలితో ఉరుములతో మెరుపులతో తెల్లవారువరకు గొప్పవర్షము కురిసినది. గాలికి చాలా చెట్లకొమ్మలు విరిగిపోయినవి. ఈరోజు గాలి చల్లగా నున్నది.

మందసా ఎస్టేటులో యిటీవల పోలీసువారు గావించిన కాల్పులను నిరసించుచూ, అందుకు ప్రభుత్వాధికారుల చర్యలను నిరసించుచు, పైసందర్భములలో శాంతియుతముగా ఓర్పుతో ప్రవర్తించిన మందసా రైతు జనమును అభినందించుచూ, దేశములోని కిసాను నాయకులను అరెస్టు చేసినందుకు ప్రభుత్వమువారి చర్యను నిరసించుచూ, రంగాగారి అరెస్టు సందర్భములో మహాత్మా గాంధిగారు చేసిన ప్రకటనకు చింతిల్లుచూ, మొన్న తిలక్ మైదానములో ఈవూరి కాంగ్రెసు సోమలిస్టువారి ఆధిపత్యమున జరిపిన బహిరంగసభలో తీర్మానములు గావింపబడెను. సభకు కిలారుకోటయ్యగారు, అధ్యక్షత వహించిరి. శ్రీయుత నోరి వెంకటప్పయ్యగారు, సి. యల్. జారాయణ బి. ఏ. గారు. కె వేనుగారు తీర్మానములమీద ఉపన్యసించిరి. (స్వ. వి.)

విద్యావసం

గుంటూరు జిల్లా మంతెనవారిపాలెంలోవున్న విద్యావనంయొక్క ప్రచురణశాఖాధికారి యిట్లు తెల్పుచున్నారు:—

విద్యావనము శ్రీ రామేశ్వరరావుగారి యింటర్మీడియటు మూలకంగా మూయబడుననియు, ఈ సంవత్సరము పాఠశాల నడువదనియు కొన్ని ఆధారరహితమైన వార్తలు వ్యాపించుచున్నట్లు మాకు మిత్రుల నుండియు, యీ విద్యా సంస్థ శ్రేయోభిలాషుల నుండియు ఉత్తరములు వచ్చుచున్నవి. ఇట్టి వార్తలను లెక్కచేయవద్దని ప్రజలందరిని కోరుచున్నాము. ఎన్నిఅడ్డంకులు వచ్చినను నూతన పద్ధతులతో ఆంధ్రదేశములో నడుపబడుచున్న ఏకైక విద్యా సంస్థయగు యీ ఆదర్శ వసతి పాఠశాలను నడుపు విద్యావనోపాధ్యాయులను, శ్రీ సరళా దేవి గారును తిలపెట్టియున్నారు. ఈసంస్థను అభివృద్ధిలోనికి తీసికొని వచ్చుటకు తమ శాయశక్తుల పాటుబడెదమని శ్రీకల్లూరి చంద్రమౌళిగారు, శ్రీ కొనూరి దామోదరయ్యగారు, పిడికిటి సీతారామయ్యగారు మొదలగు ప్రముఖులు వాగ్దానము కావించియున్నారు. అందుచే ప్రజలందరిని లేనిపోని అపోహలకు తావివ్వవద్దని ప్రార్థించుచున్నాము. ఉపాధ్యాయ వర్గము ఇనుమడించిన ఉత్సాహముతో పనిచేయుటకు సిద్ధముగ నున్నారు.

విద్యావనము యీనెల 15 వ తేదీన తెరువబడును. 19 వ తేదీ నుండి పాఠ్యక్రమము సక్రమముగా జరుపబడును. అందుచే విద్యార్థులందరు 15 వ తేదీకే రాగోరుతాము.

తాడేపల్లిగూడెం

జూన్ 7:—తాడేపల్లిగూడెం తాలూకా యందలి వివిధ గ్రామాల విజిలెన్సు కమిటీ సభ్యుల సమావేశమున నిన్న పశ్చిమగోదావరి జిల్లా పోలీసు సూపరింటెండెంటు హెచ్. ఇ. పాండ్యన్ గారు నేరములు జరుగుట తగ్గించుటకు, దర్యాప్తులందు సహాయపడ గోరిరి.

* * *

భీమవరమునకు చెందిన యిద్దరు కూలీబాలురు నిన్న తాడేపల్లిగూడెం సబిన్‌స్పెక్టరు సి. హెచ్. వేంకటరావుగారిచే అరెస్టుకాబడి నిర్బంధములో నున్నారు. ఈ కుర్రవాళ్లవద్ద రు 100 లు, మరికొన్ని చిల్లర నోట్లున్నవి. అవి అక్రమంగా వారి స్వగృహంనుండే ఎత్తుకువచ్చినట్లు తెలియుచున్నది.

* * *

నేడు ఒకరాజుల హోటలువద్ద పింఛను తీసుకొన్న పోలీసు కాన్‌స్టబులు ఒకడు మరణించెను. కారణం తడగాలివలన అనుకొనుచున్నారు.

మృగశిరా కార్తెప్రవేశంతో కొంత వేడి తగ్గింది. మబ్బులు, మెరుపులు చిన్న చినుకులు పడుతున్నాయి. (స్వ. వి.)

నందిగామ

జూన్ 7:—పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘమునకు నందిగాను తాలూకాలో ఈ దిగువ వారు జిల్లాకాంగ్రెసు సంఘసభ్యులుగ డిక్లేరు చేయబడిరి.

చింతలపాటి శేషగిరిరావుగారు చింతలపాడు, పబ్బరాజు లక్ష్మీనరసింహారావుగారు మున్నలూరు, చాగర్లమూడి వెంకట్రామయ్యగారు ముప్తాబాద, యద్దనపూడి రామబ్రహ్మం బి. ఎ. గారు జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గమునకు ఎన్నికలు జరుగును. శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు, శ్రీమతి చాగర్లమూడి హనుమాయమ్మగారు పోటీ చేయుచున్నారు. ది 10-6-40 ఎన్నికలు జరుగునని యెన్నికోద్యోగిగారు ప్రచురించినారు.

డబ్బులేకనూ చెలామణి సాగకనూ కూలీజనము నులనుల మాడిపోతూన్న ఈ రోజులలో ఆంధ్రసినిమెంటు కంపెనీవారు రావిరాల జయంతిపురం క్వారీలలో షూటింగు రెండువందలమంది కూలీలను రాళ్లుకొట్టుటకు నేర్పాటు చేసి జీవనోపాధి కలుగజేసిరి. ఇందులకు కూలీజనము చాలా సంతోషించుచున్నారు. ఆంధ్రులధనము పెట్టుబడితో ఆంధ్రకార్మికజనమును పోషించుచు ఆంధ్రుల పేరేజిమెంటుతో విరాజిల్లుచున్న ఈ ఆంధ్రసంస్థ అచిరకాలములో మిక్కిలి ప్రశంసనీయముగనుండునని విశ్వసించుచున్నాము. (స్వ. వి.)

చెరుకుపల్లి

చందోలు హెడ్ కానిస్టేబులు అగు, బి. నాగభూషణంగారిని సోములు సోముడు బరిసెతో పొడిచి ప్రాణాపాయస్థితి కలుగజేసిన కేసును సరించి విచారణ జరుపుటకు జిల్లా పోలీసు సూపరింటెండెంటుగారు నిన్న సాయంత్రము యిచ్చటకు వచ్చిరి. నేరప్రదేశముచూచి నేరము జరుగుచుండగా చూచినవారిని విచారించి వారియొద్ద స్టేటుమెంటులు తీసుకొనిరి.

ముద్దాయిని రేపల్లె సబ్‌జైలుకు పంపిరి. నాగభూషణంగారు రాత్రివరకు గుంటూరు హాస్పటలులో సజీవులుగా వున్నట్లు తెలిసినది (స్వ.వి.)

అరట్లకోట

జూన్ 7:—గత నెలదినములనుండి శ్రీ బొంబాయి జీవదయామండలి ఆంధ్రరాష్ట్ర ప్రచారకులగు శ్రీవేలు వెంకటరమణగారును, అరట్లకోట అహింసా ప్రచారక సంఘ ప్రచారకులగు శ్రీ తేజోమూర్తుల మల్లికార్జునులుగారును చేసిన ప్రచార ఫలితముగ యీ దిగువ గ్రామములలో నూకాలమ్మ యను గ్రామదేవత పండుగ సందర్భమున బలులు ఆగినవి. తుని, అరట్లకోట, గుంటపల్లి, పశ్చివరం, అన్నవరం, సూరవరం, తేటగుంట, కొకరాపల్లి, అల్లిపూడి, పెనుమెత్సవారి లక్ష్మీదేవిపేట, శరభూపాలపట్నం, చామవరం, సర్వసిద్ధి తాలూకా శ్రీరామపురములో సంఘము స్థాపించడ మైనది. (ఉ. వి.)

ఉరవకొండ

కీ॥ శే॥ పాకం యెర్రప్పగారు 5-6-40 బుధవారము మధ్యాహ్నము గం॥ డి ఆగినందున పరలోకగతుడయ్యెను. వీరి మరణమువలన వీరి కుటుంబమునకే గాక, ఫిర్కా కేమిస్టు విరిగి మీదపడిన ట్లాయెను. శవము వెంట వేలకు వేలు ప్రజలు వచ్చియుండిరి.

ఉన్నత విద్య బడయకున్నను, తన సహజ నైపుణ్యముతో విద్యా వ్యాప్తికి గాను గ్రామమునందు ఉన్నత పాఠశాలను స్థాపించుటలో చాల కృషిచేసి పాటుపడినారు. పునః దీని అభివృద్ధి కోరి కొంతమంది బాలురకు "స్కాలర్‌షిప్" లను యిస్తూ, బీదవిద్యార్థులు అడిగినపుడెల్ల పుస్తకము లేమి, వస్త్రము లేమి కొఱతలేకుండ చేతనయినంత సహాయము చేసినారు.

జిల్లా, తాలూకా గ్రామపంచాయతీ బోర్డులందు జహుకాలమునుండి మెంబరుగాను, పంచాయతీ బోర్డు ప్రసిడెంటుగా సేవ చేసిరి. తాను రైతుగా నుండినందువలనే రైతుల కష్టనివారణకు శ్రీ రంగాగారి సందేశాను సారము రైతు సంఘము స్థాపించి అధ్యక్షులుగా నుండి బహుకృషి చేసినారు. (ఉ. వి.)

శేకూరు

గుంటూరు తాలూకా శేకూరు గ్రామ కాంగ్రెసు సంఘమునకు పుతుంబాక పట్టాభిరామయ్యగారు, గుంటుపల్లి జ్వాలానరసింహారావు గారిని కార్యదర్శిగాను పోటీ లేకుండా ఎన్నుకొనడ మైనది. సదరు సంఘమును సత్యాగ్రహసంఘముగా మార్చడమైనది. (ఉ. వి.)

మదనపల్లి

జూన్ 7:—డి॥ మునసబుకోర్టు శలవుల అనంతరము ఈనెల 15 వ తేది తెరువబడును. డి॥ మునసబు శ్రీ నరసింహులుగారిస్థానే శ్రీ వి. యస్. దీక్షితులుగారు వచ్చియున్నారు. (స్వ.వి.)

నంద్యాల

జూన్ 5:— నంద్యాల పురపాలకసంఘ ప్రత్యేక సమావేశము చేర్మెన్ గారగు శ్రీయుత దేశాయి కుప్పారావుపంతులుగారి అధ్యక్షతను నిన్నటి సాయంత్రము జరుపబడి, స్థానిక పురపాలకోన్నతపాఠశాలయందలి 2, 3, 4 వ ఫారములను శెక్షనులుగా విభజించుటనుగూర్చి చర్చించిరి. శెక్షనులుగా విభజించుటనవసరమని ప్రతిపక్షనాయకులగు జనాబ్ దాదేఖాన్‌సాహిబుగారు ఆక్షేపించిరి. ఉపాధ్యక్షులగు శ్రీయుత రాజా పెద్దసుబ్బాయుడుగారును, శ్రీయుత దేశపాండ్యసుబ్బారావుపంతులుగారును పై ప్రతిపాదనను బలపర్చిరి. ఓటునకు బెట్టగా పై తరగతులను శెక్షనులుగా విభజింపవలయునని అధిక సంఖ్యాకులచే తీర్మానింపబడెను.

ఈ పురపాలకసంఘమున, గత ఎనిమిది మాసములనుండి అక్టింగు ఓవర్‌సీయర్‌గానుండిన శ్రీ టి. సి. వెంకటస్వామిగారి పర్వినుకు అభినందించుచు, ప్రస్తుతము యీ మునిసిపాలిటి పర్మనెంటు ఓవర్‌సీయరుగారిని వేరొక మునిసిపాలిటికి మార్చుటకు ప్రభుత్వమువా రుద్దేశించియున్నందున, వారి స్థానమున శ్రీ టి. సి. వెంకటస్వామిగారినే పర్మనెంటు ఓవర్‌సీయరుగా నియమించవలసినదని సూపరింటెండింగు యింజనీయరుగారిని కోరుచు కౌన్సిలువారు తీర్మానించిరి.

హైస్కూలు మరమ్మతుకుగాను రు 500/ మంజూరు చేయబడెను.

పురపాలకసంఘ సభ్యుడును, భూస్వామియగు శ్రీయుత తోటవద్దులేటిగారు, తమ సహోదరుని వివాహ సందర్భమున మూసెపల్లియందు మొన్నటి సాయంత్ర మొక అల్పాహార విందొసంగిరి. పురపాలకసంఘాధ్యక్షులగు శ్రీయుత దేశాయి కుప్పారావుపంతులుగారును, కమీషనరుగారగు వి. వెంకట్రావుగారును యితరులును అరుదెంచియుండిరి.

తిరుపతి

చంద్రగిరి సబుకలెక్టరు తాత్కాలికముగ తిరుపతి మునిసిపల్ ఛేర్మెనుగా పనిచేయుచున్నారు. వీరు ఛేర్మెనును ఎన్నుకొనుటకు 17-6-40 తేది పగలు 11 ఘంటలకు మునిసిపల్ సభ్యులమీటింగును ఏర్పాటుచేసియున్నారు. కాంగ్రెసుపార్టీ యిప్పట్లో మైనారిటీపార్టీ అయినది. సమయసందర్భములను ననుసరించి ఛేర్మెను పదవికి ఎవరినైనా సూచించ వెదరనియు తెలియుచున్నది.

* * *

దేవస్థానం నగల వేలం

తిరుమలకొండ శ్రీ వెంకటాచలపతివారి దేవాలయములోనుండు హుండీలో యాత్రికులు సమర్పించిన ఆభరణములను ఎండిసామగ్రులను దేవస్థానం కమీషనరు శ్రీ సి. సాంబయ్యపంతులుగారు మద్రాసు సెకండులైన్ బీచ్ 12 నెంబరులో ఆనగా తిరుపతి దేవస్థానం ప్రెస్‌ఆఫీసు భవనమున నేటిదినం మొదలు బహిరంగవేలం (పాటలు) జరుపుచున్నారు. బంగారు ధరలు హెచ్చుచుండుటచేత దేవాలయమునకు మునుపైనలభైవేలు అధికముగా ఆదాయమువచ్చునని తలచబడుచున్నది. ఈ వేలం ప్రతిరోజు జరుపబడును. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

జూను 7:—మొన్న మధ్యాహ్నము 2 గం॥ కృష్ణారావుపేటలో స్థానిక యువజనుల సమావేశము శ్రీ మామిడి అప్పారావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. ప్రస్తుత పరిస్థితులను గురించి శ్రీ చామర్తి శ్రీనివాసరావు, ఇవటూరి శరభరాజు గార్లు మాట్లాడిరి.

నాటి సాయంకాలము, శ్రద్ధానంద ఘట్టములో శ్రీ మామిడి అప్పారావుగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. ఇవటూరి శరభరాజు, సూరంపూడి శ్రీహరి రావుగార్లు వయోజన విద్యయొక్క ఆవశ్యకతను గురించి మాట్లాడిరి. (స్వ. వి.)

బందరు

జూన్ 7:— బందరులోని శ్రీ మాకర్ల వెంకటస్వామినాయుడు మునిసిపల్ పార్కునందు రేడియోసెట్టు ప్రారంభోత్సవము నిన్న సాయంకాలము జరుపబడెను. కృష్ణా కలెక్టరుగా రైన రావుబహద్దూరు శ్రీ సి. జి. పాల్‌గారు అధ్యక్షతవహించిరి. కలెక్టరుగారి సతీమణియైన మిసెస్ పాల్‌గారు రేడియో ప్రారంభోత్సవము జరిపిరి. బ్రిటిషు ప్రభుత్వముయొక్క జయాపజయములపై హిందూదేశపు స్థితి ఆధారపడియున్నదిగాన, మిత్రమండలివారి జయమునకై ప్రజలు సహాయపడవలెనని అధ్యక్షులు హెచ్చరించిరి.

ధాన్యము, బియ్యము ధరల కంట్రోలు గురించి మాట్లాడుచు కంట్రోలు కమిటీలచే నిర్ణయింపబడిన ప్రకారము వర్తకులు ధాన్యము బియ్యమును అమ్మవలయుననియు, కమీషన్ ఏజంటులు, దళారీదారుల లాభముకొరకు ప్రభుత్వము చూచుటలేదు. సామాన్య ప్రజలకు, బీదలకు సహాయము చేయుట ప్రభుత్వ ఆశయము, వర్తకులు లాభములకొరకు ధాన్యమును స్టోరుచేసి, వర్తకము జరుగకుండునటుల చేసిన, ప్రభుత్వము చర్యతీసుకొనునని యు తెలిపిరి. కమీషనరుగారి కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసెను. (స్వ. వి.)

గుంటూరు

జూన్ 6:—ఇదివరలో గుంటూరు బార్ ఎసోసియేషనువారు జైలులో క్షయవ్యాధితో బాధపడుచున్న ప్రథమ కృష్ణమూర్తిగారిని వెంటనే విడుదలచేయవలసినదిగా కోరుచూ ఒక తీర్మానమును ప్రభుత్వమువారికి పంపిరి.

దానికి సమాధానముగా ప్రభుత్వమువారు అట్లు విడుదలచేయవలసిన పరిస్థితులు లేవనియు, ఆరోగ్యము అభివృద్ధి చెందుచున్నదనియు బార్ ఎసోసియేషన్ కార్యదర్శిగారికి తెలియచేసిరి. (స్వ. వి.)

బరంపురం

కల్లికోటరాజా విరాళం

(స్వకీయవిలేఖరి)

జూన్ 4:—

రాజీనామాలు యిచ్చిన తర్వాత నేను యం. యల్. ఏ. గా 7 మాసములు వృథాగా జీతం పుచ్చుకున్నాను. ఇంకా నాకు యీ జూన్ నెలకుకూడా జీతం వస్తుంది. ప్రభుత్వంవారు మంత్రులకు యిటుపైని జీతాలు యివ్వబడవేరవనే నిశ్చయానికివచ్చి ప్రకటనకూడా చేశారు గనుక యికమీదట ఆ సొమ్ము నా స్వంతం క్రింద వాడుకోడం ఉచితంకాదు. గనుక నేనీ రు 600/- లు బరిస్సా రెడ్‌క్రాస్‌వారు ఫండునిమిత్తం విరాళముగా యొసంగుచున్నాను "అని శ్రీరాజా బహదూర్ కల్లికోటవారు తెలియజేసిరి.

అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసరు

మిత్రులు. నీలాచలపాణి(M. A. L L. B. బరంపురం)గారు అసిస్టెంటు మార్కెటింగు ఆఫీసరుగా ఇండియా ప్రభుత్వంవారిచే నియమించబడినట్లును, ఆ ఉద్యోగములో ప్రవేశించుటకై ఢిల్లీ కొలదిదినములలో వెళ్లనైయున్నట్లును తెలియవచ్చినది.

సత్యాగ్రహ కమిటీలు

సత్యాగ్రహసమరములో గంజాం జిల్లాను సంసిద్ధపరచుటకు, కాంగ్రెసు ప్రచారముచేయుటకు విశ్వనాథదాసు (మాజీ బరిస్సా ప్రధాని) గారు మరికొంతమంది నాయకులతో జిల్లా పర్యటన చేయుచుండిరి.

శ్రీయుతులు విశ్వనాథదాసు, నారాయణ పాత్రో నిరంజన్ పట్నాయక్, మోహన్‌దాసు ఎం. యల్. ఏ., గోవిందప్రధాన్ ఎం.ఎల్. ఏ., పీరందరూ సమావేశమై పేరుగడ, ముండామరై గ్రామములో కాంగ్రెస్ రాంఘర్ సెవన్‌లో ఏమి తీర్మానించినది, ప్రస్తుత యుద్ధపరిస్థితి, సత్యాగ్రహులుగా కాంగ్రెస్‌వారంతా సభ్యులు కావలసిన ఆవశ్యకతగూర్చి ఉపన్యసించిరి.

అనంతరము ఖరిడి తాలూకాలోని ఖండదొల్లై అనే గ్రామములో ఉద్బోధన గావించిరి.

పురుషోత్తపూర్ అనే గ్రామములో శ్రీ మధుసూదన్ దాసుగారు పైనాయకుల వందరిని చక్కనిరీతిని సన్మానించి సభికులకు వారలనెరింగించిరి. ఇచ్చట విశ్వనాథదాసుగారు యాన్నము కాంగ్రెసు అభిప్రాయము సత్యాగ్రహ ఆవశ్యకత హంశములపై నుపన్యసించిరి. ఉపన్యాసము లాసంగబడిన ప్రతిప్రాంతములోను అనేకమంది యువకులు ఉత్సాహముతో కాంగ్రెసు సత్యాగ్రహసమరములో చేర సంసిద్ధులైయున్నట్లు తెలియజేసిరి

7 సం॥ ల బాలికను ఎత్తుకుపోవుట

జాజ్‌పూర్ నుండి యిద్దరును, బొయిరాణి నుండి ఒకడు, యీ ముగ్గురు కలసి ఫాసిగ్రామము (కుదిఖాతాలూకా - కుదిఖాతు 1 మైలు దూరము) లోని ఒక బ్రాహ్మణ వితంతువు యొక్క కుమార్తె 7 సంవత్సరముల బాలికను యెత్తుకుపోయినట్లును, అనంతరము దర్యాప్తు మీద స

స్వాతంత్ర్యప్రకటనావసరం:
శ్రీ రాజాజీగారి హెచ్చరిక

ఆంధ్రపత్రిక

1940 సం॥ జూన్ 9 తేది ఆదివారము

జాతీయ ప్రభుత్వ నిర్మాణం:
శ్రీ బాసు బోసు ప్రకటన

ప్రజాప్రాతినిధ్య ప్రభుత్వం

రాష్ట్రాలలో నిర్మించవలసిన అవసరం

జాతీయప్రభుత్వ నిర్మాణానికి ఆటంకములు

శ్రీ రాజగోపాలాచారిగారి సూచనలు

తిరునల్వేలిజిల్లా రాజకీయ మహాసభాధ్యక్షోపన్యాసం

అంబాసముద్రం, జూన్ 9:—

"బ్రిటిషు ప్రభుత్వం వారు ఇండియాకు స్వయం పరిపాలనాధికారం గలదని సూచించి స్వాతంత్ర్యం ప్రకటించినచో, భారతీయులన్నిసంఘముల వారి యందు గల సహనభావము ఔదార్యము బయటపడి, ప్రస్తుత ప్రపంచము క్లిష్టపరిస్థితులలో వారి సమర్థతయంతయు ఉపయోగించి తోడ్పడెద రనుటకు ఎట్టి సందేహములేదు." అని సి. రాజగోపాలాచారిగారు, మదరాసు మాజీప్రధాని తిరునల్వేలిజిల్లా రాజకీయసభయందు అంబాసముద్రములో అధ్యక్షతవహించి తమ ఉపన్యాసమునందు తెలిపిరి.

వారు తమిళభాషలో బసంగిన ఉపన్యాస సంగ్రహం యీ దిగువ గలదు:—

ఇంగ్లాండు ఫ్రాంసులు అతి కఠినుడగు శత్రువుతో ప్రాణములొడ్డి యుద్ధము చేయుచుండగా, శత్రువు చాల సౌకర్యములు బడయుచున్న యీ సమయమున భారతీయ రాజకీయ సమస్యగూర్చి పదేపదే నొక్కి చెప్పుట హ్రస్వదృష్టిగ అసందర్భముగ కన్పడవచ్చును. మన రాజకీయ సమస్యలలో ప్రథమమున అంతఃకలహములు, అరువాత బ్రిటిషు ప్రభుత్వముతో భారతీయ ప్రజలకుగల తగవు చేరియున్నవి. ప్రపంచదృష్టియంతయు యిపుడు జర్మనీతో ఇంగ్లాండు, ఫ్రాంసులు జరుపుచున్న యుద్ధంపై కేంద్రీకరింపబడియున్నందున, మన సమస్యలు అప్రాధాన్యములుగను, అర్థములేనివిగను ప్రపంచానికి తోచును. నేటి యుద్ధం పూర్వపు మహాయుద్ధముల దారుణత్వమును కలిగియున్నది. విజ్ఞానాధిక్యత నాగరిక ప్రభుత్వముల కుండవలసిన అసౌకర్యములన్ని మిత్రమండలికి కలవు. అమానుషత్వము, క్రోధం రాజ్యకాంక్ష పగ సాధించే పట్టుదలతో కూడిన దారుణత్వం అంతా కల్గి జర్మనుసైనికులు పూర్వపు రాక్షసులవలె యుద్ధం చేస్తున్నారు. అయితే ఆధునికాయుధములు కల్గియున్నారు.

"ఈ దృశ్యమునుండి మన సమస్యలవైపు దృష్టి మరల్చుట నాకు కష్టముగ నున్నది. అయినా, ప్రతిదేశానికి తనసంగతి చూచుకోవలసిన బాధ్యత గలదు. ఇండియా కూడ పాశ్చాత్య యుద్ధరంగం వ్యామోహమున పడి తన సమస్యలను మరువజాలదు. మరువగల్గిన మరచుట భావ్యంకాదేమో! మన హక్కులను మరచిపోవుటవలన నాగరికతా ప్రపంచమునకు మనము మేలుచేయము. బానిసప్రజలుగా నుండుట కంగీకరించుటచే మిత్రమండలికి మన మెక్కువ తోడ్పడజాలము. పైగా అట్లు లొంగిపోయినచో జర్మనుల దురాశలకు ఎక్కువ దోహదమొసంగినవార మగుదుము. వారి దురాక్రమణములకు ఒకఉద్దేశం కల్పించినవార మగుదుము. కావున బయటకు ఎంతఅసమంజసముగ నుండి యిప్పుడేక పోయినప్పటికి ఇంగ్లాండు తన యీక్షకోలమునందే ఇండియాకు శాశ్వతంగా స్వాతంత్ర్యం ఒసంగితీరవలెనని మనకు గల శక్తినంతా ప్రకటించి కోరుట మనవిధియని నమ్ముచున్నాను. అపుడే ఇండియా త్రోత్తగ చేరిన మిత్రునివలె ఇంగ్లండు ఫ్రాన్సువక్షము చేరగలుగును.

ప్రాతతప్పులు బయల్పడ్డవి

సంపూర్ణ స్వాతంత్ర్యముకొరకు కాంగ్రెసు ఇన్నేండ్లనుండి ఎందుకు కోరుచున్నదో యిపుడు బయలుపడినది. ఇండియావంటి విశాల దేశము రక్షించుకొనుశక్తి స్వయంగా కల్గియుండవలెనుగాని ఇతరులెవరు రక్షింపజాలరు. ఇండియాలో నున్న కోట్లకొలది ప్రజలు ఆయుధాలు ఉపయోగించుట తెలియక, దేహబలం బుద్ధిబలం పన్నగిల్లియుండి, దేశసేవకై పరితపించుచుండగా ఒకలక్షమంది యూరోపియను సైనికులు యీ దేశమునందున్నంతమాత్రమున దేశమును శత్రుబారినుండి రక్షింపజాలరు. ఈవిషయం సర్వదా సువిదితమగుచున్నా, ఇంగ్లాండు తాత్కాలికంగానే అనుకోండి, భద్రతచెడి అదివరకున్న ఉన్నతస్థానమునుండి కాస్త పడవలసినప్పటికి, ఇండియాను బానిసత్వంలో నిరాయుధగా నిస్సహాయినిగా నుంచుటవలన గల్గిన ప్రమాదము బయటపడింది.

స్టేట్సుమన పత్రిక యిటీలివరకు కాంగ్రెసు వైఖరిని నిందించుచున్నది. ఇంగ్లాండు ప్రస్తుత స్థితినిగూర్చి వ్రాయుచు "కొన్నిశతాబ్దముల క్రిందట ఇంగ్లండు కర్మాగ్రగ్లండుగ నుండెనని తోమను ఆదేశాన్ని విడిచివచ్చే, ఇపుడు ఇంగ్లాండు ఇండియానువిడిచి తనదేశంగతి చూచుకోవలసి వచ్చునని" వ్రాసెను. భారతీయుల తప్పుల కిది యొకశిక్షయైనట్లు, మందలించేధోరణిలో స్టేట్సుమను వ్రాయుచున్నది.

ఇండియాలో మేము శాంతితో సంతుష్టిగా నుండనలచితిమి గాన, దేశంలో శాంతి కాపాడే బాధ్యత, సరిహద్దులు రక్షించే పూచీపెట్టుకోకుండా, మీరు పరిపాలించండి. అని ఈస్టుఇండియా కంపెనీని పరిపాలించుమని మనము ఆహ్వానించినట్లుగా స్టేట్సుమను పత్రిక వ్రాయుచున్నది. ఎవరిమనసుకి తోచినట్లు, హృదయపూర్వకంగా వారు వ్రాయుటకు, మాట్లాడుటకు మేము ఎట్టి ఆక్షేపణ తెలుపము. ఇట్టి వ్రాతలు చివరకు సహాయమే చేస్తాయి. సత్యం సర్వదా సహాయకారియే.

ఒకతరగతి రాజకీయవేత్తలు, అందులో కొందరు సంస్థానములందు స్థిరమయిన ఉన్నతోద్యోగములందున్నవారు నిరసన ప్రకటనలు గావించుచున్నారు. దేనికీ బానిసత్వం చూచికాదు, ఇండియా సైనికసమర్థత లేకున్నందుకు భారత సేనాధిపతికోరిన ఒకలక్ష అధిక సైనికులు వారికి చాలలేదు. అనేక లక్షలమంది సైనికులు వెంటనే కావాలంటారు. వారు ఎంత ఖర్చగునో, వెనుకటి రాజకీయ పరిస్థితులేమో వారు గమనించరు. అట్టి వారికి రాజకీయములన్నవి యిట్టివచ్చినపుడు పొల్గొని విడిచే ఆటవంటివి. కాంగ్రెసునకు అట్లు కాదు, రాజకీయములే పునాది. మానవచర్యలకు మానవ మనోబలమునకు రాజకీయములే ఆధారము. కాంగ్రెసు రాజకీయాలు దేశరక్షణ సమస్యతో ఏకమయినవి.

జర్మనీ అధికబలానికి కారణం

జర్మనీ ఇంతవరకు యుద్ధంలో ఎందుకు గెల్చుచున్నది. అధికంగా ఆయుధములు, సైనిక శాస్త్రజ్ఞానము, రాజకీయ చతురత, సంస్థాన నిర్మాణపటుత్వము ఎక్కువగ నుండుటచేతివా? కాదు. అట్లనుకొనుట పొరబాటు. జర్మనులకు పగసాధించే పట్టుదల ఆకలియుండుటచేతనే, యీ ఆయుధశక్తినంతా దారుణంగా ఉపయోగించగల్గుచున్నారు. ఎదుటనున్న మిత్రమండలి వారికి చిరకాలంనుండి ఆత్మ సంతృప్తియుండుటచే మందంగానున్నారు. జర్మనుల అధిక ఆధునికాయుధబలము, అవివేకులును అంతఃకలహాలకు లోబడిన నల్ల ఆసియా కోడుజాతులపై విజయమొందుటలేదు. జర్మనీకి పగసాధించే పట్టుదలే యింతవరకు సహాయకారిగానున్నది. ఇంగ్లాండు ఫ్రాంసులకు యిపుడు తలవాచేటట్లు దెబ్బలుతగిలినవి కనుక, త్రోత్తపట్టుదల త్రోత్త ఉద్రేకము పెంపొంది జర్మనులకు తగిన పోరు నొసగగలదు. ఇండియాగూడ సైనికులను వారికి కావలసిన ప్రోత్సాహబలమంతా ఒసంగవలెనన్నచో, ఆ సైనికులు చావుకు తెగించి యుద్ధంచేయవలెనన్నచో, వారు ఆంగ్లేయులు జర్మనుల మంచిచెడ్డల తారతమ్యమును గుర్తించినంతమాత్రమున చాలదు. యుద్ధంచే, అవసరమయితే చావుకు తెగించే సాహసం వారికి స్వతహాగా కలుగవలెను. అట్టి సాహసాభిమానములు స్వాతంత్ర్యంగల ప్రజలకు గాని రావు. ఆ స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనుటకే ఆ శక్తిని వారుపయోగించగలరు. ఒక లక్షగాని, పది ఇరవై లక్షలు గాని, చావుకు తెగించేశక్తియే సైనికునకుండవలసిన లక్షణము. ధైర్యంగా ఉండడం దని ప్రజలను కోరినంతమాత్రాన చాలదు, వారు స్వాతంత్ర్యం కలిగియున్నారని, ఆస్వాతంత్ర్యం రక్షించుకొనుటకే యుద్ధం చేస్తున్నారని వారికి తెలియజేయవలెను.

భద్రంగా ఉన్నామనేభావం నాటుకపోయి, అనూయయెరుగనందునఆ ఆశ్లేషయు లేక కృతగ్గిపోయి జర్మనుల క్రోధాన్ని ఎదుర్కొలేకుండా ఉంటే, అంత ధనసంపదగల ఇంగ్లాండే ఆయుధాలు తయారుచేసుకొనే పోటీలో నెగ్గలేకుండా ఉంటే ఇంగ్లాండు కన్న అనేక రెట్లు అధికంగా ఉన్న సముద్రతీరము, నేల సరిహద్దులు రక్షించుకోవలసిన ఇండియా, దేశాభిమానానికి మూలకందమగు స్వాతంత్ర్యం స్వపరిపాలన విధానం లేని ఇండియా సైన్యవృద్ధి ఎట్లు చేసుకొనగల్గును?

రాష్ట్రాలలో ప్రజాబలంగల ప్రభుత్వం ఉండాలి

యుద్ధం జరుగుచున్నంతకాలం ప్రజాప్రతినిధి ప్రభుత్వం స్థాపించుటకు బ్రిటిషు ప్రభుత్వం వారికి, లేదా వారి తరఫున పనిచేయుచున్న ఉద్యోగులకు యిష్టంలేదని నేను దలంచుచున్నాను. ప్రస్తుతమున్న నిరంకుశ ప్రభుత్వమే కొనసాగించవలెనని మంచిది. దానితో అవుంటే కాదనే తత్వాగలవారిని అధికారవర్గంలో చేర్చరాదని వారు భావించుచున్నారు. ప్రస్తుత ప్రతిష్టంభనను తొలగించుటకు వారు పరుదేశముతో కృషిచేయలేదని చేసనను. వారి మనసులో ఎట్లు భావించుచున్నారో నా అభిప్రాయం చెల్పుచున్నాను నేటివరకు వారు వారం వారం చేయుచున్న పనులు, చేయనిడిచిన పనులనుబట్టి నేనట్లు భావించుచున్నాను. యుద్ధంవలన కలిగిన గాభరాలో వారట్లు చేయుట సహజమే. కాని యుద్ధంలో గెలుచుట కది మార్గంకాదు. ఏరీతిగ చూచిన యీచర్య విచారకరమే. ఇది న్యాయమార్గం కాదు ఇండియాలో శాంతి అభివృద్ధి కిది మార్గం కాదు. భావికాలమునందు ఇంకను కలతలు కష్టాలు యెక్కువయ్యే సూచనలగపడుచుండగా, ఇండియా ప్రజలకు మేలే బ్రిటిషుప్రభుత్వంవారు కోరినచో రాష్ట్రముల న్నింటియందు ప్రజాబలము గల సుస్థిత ప్రభుత్వములను ఏర్పాటు చేయవలెను.

స్థిరమగు మంత్రివర్గములు, ప్రజల వోట్ల బలమును విశేషంగా గలిగియున్నవి. పిలిస్తే వచ్చేస్థితిలో ఉన్నపుడు అస్థిరమగు ప్రజలతో డ్వాటులేని ప్రభుత్వములను యింకను కొనసాగించుట అనుచితము. అయితే ఇండియాకు స్వాతంత్ర్య మిచ్చుటకు ఆక్షేపణలేదని ఇంగ్లాండు స్పష్టంగా ప్రకటించినగాని ఆ మంత్రివర్గాలు రావు.

ప్రస్తుత ప్రతిష్టంభనకాలంలో చేసిన పరిపాలన ఏర్పాటులవెల్తి పూర్తిచేయుటకో అన్నట్లు వైస్రాయి గారు ప్రతిష్టంభన తొలగించుటకుమారుగ ప్రతిచోట యుద్ధసంఘములను దేశరక్షణకు సివిలుగార్డులను స్థాపింపదలచిరి. డిపార్టుమెంటువారు యీగ్వ్యవస్థింపకుండినచో ఆక్జిలరీ (సహాయ) పోలీసుదళమును త్రోత్తగ ఏర్పాటు చేయుటకు మేము ఉద్యోగములందున్నపుడు తలపెట్టియుంటిమి. కాని యిపుడు కాంగ్రెసుమంత్రులను, వారిని ఎన్నుకొన్న ప్రజలను సహాయనిరాకరణం చేయుచుండగ యీ సివిలుగార్డులను నియమించుట మతకలహములు రాజకీయ సంఘర్షణలకు కారణమగును. ఇట్లు చేయులోపున బాగుగ ఆలోచించుకొనవలెను. కాంగ్రెసు అన్ని విషయములను పునరాలోచన చేయవలసియుండును. సాయుధులను అల్పసంఖ్యాకులచే పరిపాలింపబడుటా లేక వారు సూచించిన పరిష్కారమార్గ మంగీకరించుటా యను సందిగ్ధావస్థలో మమ్ముంచుటకు బ్రిటిషు ప్రభుత్వమువారి పని చేయుచున్నారా? కాంగ్రెసు వర్కింగుకమిటీ యీ విషయమంతా ఆలోచించి నిర్ణయించునని నమ్ముచున్నాను.

జాతీయ ప్రభుత్వమనగా

కేంద్రమునందును, రాష్ట్రములందు స్థిరమగు బాధ్యతాయుత ప్రభుత్వములు స్థాపించుటే ప్రస్తుతము చేయదగ్గ కార్యమని నేను యింతకాలం వాదించియుంటిని. ఎందుకనగా చిక్కుసమయములందు రాష్ట్రములు ప్రతివిషయంలో కేంద్రప్రభుత్వం అనుజ్ఞకొరకు వేచియుండక స్వయం నిర్వాహకంగా యుండుట మంచిది.

ఇట్టిసమయములందు అన్నిపార్టీలప్రాతినిధ్యంగల జాతీయప్రభుత్వముండుట మంచిదని కొందరి వాదము. పార్టీ ప్రభుత్వములకు బదులు జాతీయ ప్రభుత్వములు స్థాపించుటకు వాకిట్టి అభ్యంతరం లేదు. జాతీయ ప్రభుత్వములు కోరేవారు, జాతీయ ప్రభుత్వం అనగా నిజమయిన అర్థంగాని, అట్టి ప్రభుత్వముల కొసంగబడే అధికారవ్యాప్తిగాని తెలిసి కోరుచున్నట్లులేదు. అన్ని పార్టీలకలసి, కుర్రలు ప్రతిష్టంభనము, సాంఘిక పార్టీ ప్రచారములకు అవకాశముండే సమష్టి ప్రభుత్వం జాతీయ ప్రభుత్వం కాదు. తగవులు పెట్టేవారికి జాతీయప్రభుత్వములో తావుండదు. ప్రమాదకరమగు పరిస్థితులలో అధికసంఖ్యాపార్టీయొక్క అధికారంలేకుండా దాని ఆవశ్యకతకట్టుబడిపోనవసరంలేనటువంటి జాతీయ ప్రభుత్వము లేర్పడుట నిజమే అనగా ఆప్రభుత్వము జాతీయంతటి ఉత్తరువులప్రకారం నడచుకొనును. అట్టి జాతీయ మంత్రివర్గమునకు ప్రజాంతరి సహాయబలముండవలెను. దానిని పడగొట్టే యత్నములు సహింపబడవు.

స్వరాజ్యం ప్రకటిస్తే అన్నిశక్తులు విజృంభిస్తాయి

బ్రిటిషుప్రభుత్వంవారు ఇండియాకు స్వాతంత్ర్యం, స్వపరిపాలనాధికారం ప్రకటించినచో భారతీయులలో అన్నిసంఘముల వారియందున్న సహనభావము, అన్యోన్యత ఔదార్యములు బయటపడి ప్రస్తుత ప్రపంచ విషమపరిస్థితులలో కలసి కృషిచేయుననుటకెట్టి సందియములేదు. శాంతి సఖ్యత నిరోధకులచే ప్రచారం చేయబడుచున్న అసత్యములు అర్థాబద్ధాలవలన కలిగిన అపోహలు అనుమానాలు అన్ని తొలగిపోయి, సక్కగ నేర్పుగ న్యాయంగా, అందరికి సంతృప్తికరంగ వ్యవహరించవలసిన అగత్యం ఏర్పడుతుంది. భారతీయ ప్రజలు ఎన్నడు అవహేళనం నింద భరించలేదు. అనేక యుగాలనుండి వారి విజయానికి అపజయానికి వారి సహనమే కారణం.

గ్రామాల స్వయం పోషకత్వమే ఇండియా మాగినాటు లైను

గ్రామాలు స్వయం పోషకంగా నుండి, తగవులకు వివిధ జాతుల మధ్య పరస్పర వైమనస్యకారణములు తొలగించుట ఎట్టి దాడినుండియైన రక్షించుకొనుటకు మంచి సాధనము. దౌర్జన్యంతో కూడిన యుద్ధమందు మా, దాని న్యాయాన్యాయములవిషయ మటుంచి, బ్రిటనువంటి బలమగు రాజ్యమే అందు నెగ్గలేక పోయినపుడు ఇండియాలో ఆయుధాలు పెంచి మాత్రం నెగ్గగలమా? దౌర్జన్యరహితమగు యుద్ధమందురా, మనగ్రామాలు స్వయంపోషకంగా ఉంటే, అవియే మాగినాటులైనవంటి రక్షక శిబిరశ్రేణి కాగలవు. ఆ శ్రేణి సురక్షితంగ నుంచగల్గినచో దాడివచ్చు శత్రువును తిరుగదోలగలము.

పరిశ్రమలస్థితి అన్నిదేశాలకు ఒకేమాదిరిగా నుండదు. ఒకదేశంలోనే సర్వకాలములందు ఒకేరీతిగ నుండదు. బ్రిటిషు ప్రభుత్వమువారు పరిశ్రమలలో కార్మికులను రప్పించి వ్యవసాయమునకు యిపుడు పంపుచున్నారు. అవసరాన్ని బట్టిపరిశ్రమలు ఆర్థికనియమములుమారుచుండును. అది వరకు లాభంలేని పరిశ్రములు యిపుడు లాభకరమగును. భారత జాతినంతను ఒక శత్రువు నొక్కని, బానిసత్వమో మరణమో ఎంచుకోండి అనే స్థితి వచ్చినచో, రాష్ట్రం, క్షేమస్థానం, సుస్థిర చర్యలు ప్రయోజనం గుర్తింపబడగలదు రాష్ట్రంమాని నన్నేవారు ఇంగ్లండు గ్రామాలలో ఇపుడు అతివడిగా జరుగుచున్న పనులు గాంచిన సిద్ధపడగలరు.

స్పెయిను బ్రిటను మైత్రి

సర్ సామూయల్ హోరుగారి ఉద్దేశము

ఫ్రాంకోతో చాలాసేపు మాట్లాడుట

(రూటరు)

మాడ్రిడు, జూన్ 8:—

స్పెయినులో బ్రిటిషు రాయబారి, అధికార ప్రతినిధియైన సర్ సామూయల్ హోరుగారు ఇవాళ తమ ధ్రువపత్రములను రాజమందిరమునందు ఫ్రాంకో సేవానికి సమర్పించెను. హోరుగారు రాజమందిరమునకు వచ్చినప్పుడు, బాండు బ్రిటిషు జాతీయగీతమును వాయించెను.

తనకు "ఒక గొప్ప గౌరవకార్యము" అప్పగింపబడెననియు, స్పెయినుకు, బ్రిటనుకు మైత్రి పెంపొందించుటలో యత్నలోపము లేకుండ కష్టపడెదననియు, సర్ సామూయలుగారు చెప్పిరి. హోరుగారు ఫ్రాంకోసేవానితో చాలాసేపు స్నేహపూర్వకముగ సంభాషించిరి.

యుద్ధమేనా?

ఇటలీప్రజల సందిగ్ధావస్థ

(రూటరు)

రోమ్, జూన్ 8:—

యుద్ధమేనా, అను ప్రశ్నకు జవాబు ఇంకా లేక, ఇటలీ ప్రజలు సందిగ్ధావస్థలో పడియున్నారు. సైన్యదళముల సంచలనము, విమానయంత్రముల గర్జనవల్ల ఈ ఆందోళనావస్థ ఇంకనూ అలాగే ఉన్నది. నిర్ణయకాలము వచ్చినది అని ఫాసిస్టుపత్రికలు చెప్పుచునేయున్నవి. బ్రిటను, ఫ్రాన్సుపై తీవ్రముగా విమర్శలు జరుగుచున్నవి. కాని, ప్రజలకు గట్టి అవిభక్తతత్వము లేకుండుట, ఈ మాటలన్నీ వారి హృదయములను కదలించుటలేదు. యుద్ధము నిశ్చయము అని ఇంకా అందరూ అంగీకరించుటలేదు.

నార్వే యుద్ధము

మిత్రమండలివారు స్విడ్విక్ పట్టుకొనుట

(రూటరు)

స్టాకుహోం, జూన్ 8:—

మూడుపక్కలనుండి ఫిరంగులు తీవ్రముగా వ్యవహరించినతర్వాత, నార్విక్‌కు పదిమైళ్ల దూరమునున్న సెల్‌డ్విక్ సహకారమును, సెల్‌డ్విక్ స్టేషనును మిత్రమండలివారు పట్టుకొన్నారని లాప్లండు సరిహద్దునుండి ఆప్సలుబ్లాడెటు పత్రికకు వచ్చిన వార్తాలేఖ తెలుపుచున్నది. బ్రిటిషువిమానములు ఎక్కువగా తిరుగుచున్నవని శరణార్థులు చెప్పుచున్నారు.

పారిశ్రామిక పరిశోధన బోర్డు

సబ్‌కమిటీ నియమింపబడుట

సిమ్లా, జూన్ 8:—

యుద్ధ సమయమున ఏర్పడిన అవకాశమును ఊతగానుని ఏ ఏ దేశీయ పరిశ్రమ లే విధముగా వృద్ధికావలెనో చర్చించుటకు ఇండియా ప్రభుత్వంవారిచే నియమింపబడిన పారిశ్రామిక శాస్త్రీయ పరిశోధక బోర్డు ప్రభుత్వ సభ్యులగు సర్ రామస్వామి మొదల్యారుగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. శాకతైలములు, మందులు, రంగులు గ్రాఫైటు, లెథ్రోడులు, కాగితము, సోడియం కార్బొనేటు, కృతిమపట్టు, కాగుపిప్పి, శాస్త్రీయ పరిశోధక సాధనములు ఫోటోషియంసాల్టు, బొగ్గు వీటికి త్రోత్త ఉపయోగములు కనిపెట్టవలెనని విశ్వవిద్యాలయములు, ఇతర పరిశోధక సంస్థలు పరామర్శ విచారించుటకు బోర్డు ఒక సబ్ కమిటీని నియమించెను. సబ్ కమిటీ నివేదిక సోమవారమునకు తయారగును. సోమవారమునాడు బోర్డు ప్రభుత్వం వారి కివిషయమై సిఫార్సులు చేయగలదు. (అ. ప్రె.)

ఫ్రాన్సు అధికారవర్గము

ఫ్రాన్సు యుద్ధసంఘసభ్యులగు జనరలు వేగాండు, (సేనాధికారి) బోడోయిను (యుద్ధమంత్రి) రేనాడు (ప్రధాని) మార్షలు పెటెను సేనానాయకులు.

బ్రిటిషు ప్రధాని చర్చిలు సేనాధికారి సర్ ఎడ్మండు ఐరనుసైడుగార్లు డౌనింగుస్ట్రీటు కార్యాలయమునకు వచ్చుట



బెల్జియములో లోవేయునునగరమునం దొకవంతెన శత్రువులవశము కాకముందు నాశనము చేయబడిన దృశ్యము

బొంబాయిలోని తెలుగుసేనాసంఘమువారు బెజవాడ రామచంద్రారెడ్డిగారికి విందుచేసినపుడు తీసిన ఛాయాపటము.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty Street